


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి - 04 సంచిక - 334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం 25 అక్టోబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-

## జగన్‌కు ఆనాడు లేని

# ప్రేమ ఇప్పుడే ఎందుకు వచ్చిందో

### - గుర్ల డయేరియాపై విచారణ జరుగుతోంది : అనిత

విజయనగరం,అక్షర విజేత,

గుర్ల డయేరియా పరిస్థితిపై హోంమంత్రి అనిత స్పందిస్తూ.. మరణాలపై విచారణ సాగుతోందని అన్నారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్‌కి సడన్‌గా ప్రజల మీద ప్రేమ పుట్టడం ఆశ్చర్యకరమని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఏపీలో చాలామంది డయేరియాతో చనిపోయిన జగన్ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఒక్కరిని కూడా ఎందుకు పరిమర్శించలేదు? ఎందుకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించలేదు? అని హోంమంత్రి అనిత ప్రశ్నించారు. డయేరియా ప్రబలిన దగ్గర నుంచి మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు. డయేరియా ప్రబలైన తర్వాత మరణాలు సంభవించడం బాధాకరమని అన్నారు. వారు ఎలా చనిపోయారనే విషయంపై విచారణ జరుగుతుందని తెలిపారు. బోర్లలో బ్యాక్టీరియా ఉన్నందున ట్యాంక్‌ల ద్వారా వాటర్ సరఫరా చేస్తున్నామని వివరించారు. తమ ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలతో గత మూడు రోజులనుంచి కొత్త కేసులు నమోదు కాలేదని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నాయకుల తీరుతో అధికారులు కూడా కొంత నిర్లక్ష్యం వహించారని హోంమంత్రి అనిత మండిపడ్డారు. వాటర్ పైప్ లైన్‌లు మురుగు నీటి కాలువల్లో ఉన్నాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వం చెత్త మీద మాత్రం పన్ను వేసింది కానీ చెత్త ఎత్తలేదని విమర్శించారు. జగన్ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం హూద్ హూద్ నుంచి చూస్తున్నామని? కానీ ఎక్కడా ఇవ్వలేదని అన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని బోర్‌వేల్స్, అన్ని వాటర్ ట్యాంక్‌లను




2 లో..

## గుర్త డయేరియా

# మరణాలను కప్పిపుచ్చారు

### - గ్రామాల్లో ఆనాటి పరిస్థితులు ఇప్పుడు కానరావడం లేదు

### - ప్రభుత్వ తీరుపై మండిపడ్డ వైఎస్ జగన్



2 లో..

విజయనగరం,అక్షర విజేత,

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి గురువారం విజయనగరం జిల్లా గుర్లలో పర్యటించారు. డయేరియా బాధితులను పరామర్శించారు. గతంలో వైసీపీ హయాంలో గ్రామ స్వరాజ్యం తీసుకువచ్చి గ్రామాలను సస్యశ్యామలంగా తీర్చదిద్దామని.. ఈ రోజున పరిస్థితులు ఎలా ఉన్నాయో ప్రజలు ఒకసారి గమనించాలని జగన్ అన్నారు. ఆ రోజు ఏ గ్రామానికి వెళ్లినా సచివాలయాలు కనిపించేవని, వివిధ శాఖలకు సంబంధించి పనులు చేయించామన్నారు. ప్రతి గ్రామంలోనూ గ్రామ స్వరాజ్యం కనిపించేదన్నారు. గుర్ల గ్రామంలో డయేరితో 14 మంది చనిపోయారన్న వాస్తవాన్ని కూడా ఈ ప్రభుత్వం అంగీకరించలేని పరిస్థితిలో ఉందని, కూటమి ప్రభుత్వంలో పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని జగన్ విమర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతుండగా ప్రజల్లో గందరగోళం

## శ్రీశైలం మల్లన్న ఆలయానికి

# దండిగా ఆదాయం..

### - నెల రోజుల్లోనే రూ.2.58కోట్లకుపైగానే..



## వైఎస్ జగన్‌కు చెల్లెలు షర్మిల కౌంటర్..

### - ప్రేమతో జగన్ షేర్లు బదిలీ చేశారనేది పచ్చి అబద్ధం

అమరావతి అక్షర విజేత,

ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతన అన్న, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌పై మరోసారి విరుచుకుపడ్డారు. ఆస్తుల విషయంలో కోర్టుకు వెళ్లిన జగన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆస్తులపై ప్రేమతో రక్త సంబంధం, అనుబంధాలు మార్చారని ఆరోపించారు. జగన్‌కు

2లో



## జగన్‌కు ఆనాడు లేని ప్రేమ ఇప్పుడే ఎందుకు వచ్చిందో

శుభ్రం చేయాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు. గత ఐదేళ్లలో ఒక్క వాటర్ ట్యాంక్‌లో కూడా క్లోరినేషన్ జరగలేదని హోంమంత్రి అనిత చెప్పారు. గ్రామ పంచాయతీల నిధులు కూడా జగన్ దోచుకున్నారని విమర్శించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి సింపతీ క్రియేట్ చేయడం జగన్‌కి అలవాటుగా మారిందని మండిపడ్డారు. ఆడపిల్లలను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయాలన్నదే జగన్ ఆలోచన అని విమర్శించారు. అర్ధరాత్రి కల్లోకి ఏమొస్తే అదే మాట్లాడటం జగన్‌కి అలవాటుగా మారిందని హోంమంత్రి అనిత విమర్శించారు.

## గుర్ల డయేరియా మరణాలను కప్పిపుచ్చారు

చెలరేగింది. దీంతో జగన్ ఎంత సర్ది చెప్పినా వారు వినకపోవడంతో ప్రజలపై అసహనం వ్యక్తం చేశారు. ప్రెస్‌మీట్‌లో మీడియాతో మాట్లాడాలా.. వద్దా... అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు, పోలీసులపై మండిపడ్డారు. తనకు తానే ప్రతిపక్ష హోదా ఇచ్చుకున్న జగన్.. లేని ప్రతిపక్ష నేత హోదాను ఉన్నట్టు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే స్థానిక వైసీపీ నేతలు సర్ది చెప్పడంతో జగన్ మళ్లీ మీడియాతో మాట్లాడారు. తన తల్లి, చెల్లి ఫోటోలు పెట్టి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, ప్రతి ఇంట్లో కుటుంబ కలహాలు ఉంటాయని జగన్ అన్నారు. గ్రామ స్వరాజ్యం ఎంత పతనమైందో గుర్లను చూస్తే అర్థమవుతుందని, మృతుల సంఖ్యను కూడా దాచిపెడుతున్నారని ఆరోపించారు. గుర్ల మండలంలో డయేరియాతో మొత్తం 14 మంది మృతి చెందారన్నారు. ఒక్కొక్క కుటుంబానికి వైసీపీ తరఫున రెండు లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవటానికి ప్రభుత్వ పెద్దలు ప్రయత్నం చేస్తున్నారని జగన్ ఆరోపించారు.

## తహశీల్దారులు ప్రతీనెల చౌకదుకాణాలకు వెళ్ళాలి...

**అక్షరవిజేత,భీమవరం:**



ప్రతి తహశీల్దారు ప్రతినెల మొదటి తేదీ నుంచి 17వ తేదీ మధ్య ఐదు ఎఫ్.పి షాపులను, ఐదు ఎండియులను విధిగా తనిఖీ చేసి నివేదికలను సమర్పించాలన్నారు. ఎమ్. ఎల్.ఎస్ పాయింట్ల నుంచి ఎఫ్.వి. షాపులకు ఎంత స్టాకు వంపినది వివరాలను సంబంధి త మండల తహశీల్దార్లకు అంద చేయాలని కలెక్టర్ డి.ఎస్.ఓను ఆదేశించారు. ఎమ్.ఎల్.ఎస్ పాయింట్లను తనిఖీ చేసి స్టాక్ భద్ర పరచ డంలో తగు జాగ్రత్తలు తీసు కుంటున్నారా? లేదా అనే అంశాను పరిశీలించాలన్నారు. కొత్త రేషన్ కార్డుదారులకు ఏఏవై క్రింద కేంద్ర ప్రభుత్వం అనుమతుల మేరకు బియ్యం పంపిణీ ఉంటుందన్నారు. జిల్లా అంతటా అన్ని షాపు ల్లోనూ పామా అయిల్ 850 గ్రాములు ప్యాకెట్ 110 రూపాయిలు, 910 గ్రాముల సన్ఫ్లవర్ ఆయిల్ 124రూపా యిలు మాత్రమే అమ్మాలని కలెక్టర్ తెలిపారు. నూనెల అమ్మకం ధరలపై ఆరా తీయాలన్నారు. గృహ విని యోగానికి వాడే గ్యాస్ సిలిండర్లు తినుబండరాలు, ఆహార పదార్ధాలు తయారు చేసే హెరీటల్స్, తోపుడు బండ్లు వారు ఎట్టి పరిస్థితు లలోనూ వినియోగించే దానికి వీలు లేదని ఈవిషయమై గట్టి నిఘా ఉంచాలన్నారు.ఈ సమావే శంలో జిల్లా జాయిం ట్. కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి,డీ, ఆర్.ఓ జె.ఉదయ భాస్కర రావు, ఆర్డీవోలు దాసిరాజు, కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, వై భవాని శంకరి,జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ఎన్.సరోజ, ఎఎస్వో శివశంకర్.సి.పివో ఎం.మోహ న్రావు, తాహిశీ ల్దార్లు, డిటిలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26 నుంచి తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు

**అక్షరవిజేత,పాయకరావుపేట.**




తెలుగుదేశం పార్టీ మండల సమావేశం గురువారం పట ణంలోని టిడిపి కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ... మండల, గ్రామ స్థాయి నాయకులు ప్రతిరోజు రెండు గ్రామాల చొప్పున పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. పార్టీ నాయకులు సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి సారించి పెద్ద సంఖ్యలో సభ్యత్వాలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బొంది కాశీ విశ్వనాథ్, కంకిపాటి వెంకీశ్వరరావు, పెదిరెడ్డి శ్రీను, మల్లిపెద్ది వెంకటరమణ, చింతకాయల రాంబాబు, వేములపూడి అప్పారావు, ముంజులూరి దుర్గాప్రసాద్, ఉరుకుట్ల వెంకటరమణ, గోవిందు, శివ, రమాకుమారి, గిరిధర్, సీతారాం, మాణిక్యం, గంపల రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్న ఆలయానికి

# దండిగా ఆదాయం..

**శ్రీశైలం అక్షర విజేత,**

జ్యోతిర్లింగ క్షేత్రం, అష్టాదశ శక్తిపీఠ క్షేత్రమైన శ్రీశైల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయానికి హుండీ ద్వారా ఆదాయం భారీగా సమకూరింది.

ఆలయ హుండీలను గురువారం లెక్కించారు. చంద్రావతి కల్యాణ మండపంలో పటిష్టమైన భద్రత, నిఘా మధ్య ఆలయ అధికారులు సిబ్బందితోపాటు శివసేవకులు ఉభయ దేవాలయాలు, పరివార దేవాలయాల హుండీలను లెక్కించారు. గత 28 రోజులుగా స్వామి అమ్మవార్లకు భక్తులు చెల్లించిన మొక్కులు, కానుకలు నగదు రూపంలో రూ.2,58,56,737 ఆదాయంగా వచ్చినటు ఈవో చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. అలాగే, 379 గ్రాముల బంగారు ఆభరణాలు, సుమారు 8.80 కేజీల వెండి ఆభరణాలు సైతం లభించాయని పేర్కొన్నారు.

వీటితో పాటు యూఎస్‌ఏ డాలర్లు 1093, కెనడా డాలర్లు 215, యూకే పౌండ్స్ 20, యూఏఈ ధీర్హామ్స్ 10, మలేషియా రింగేట్స్ 21, మాల్దీవ్స్ రుఫియాస్ 10, ఈరోస్ 10, సింగపూర్ డాలర్లు రెండు, మారిటియస్ 25 కరెన్సీ కరెన్సీని కానుకలుగా భక్తులు సమర్పించారని ఈవో వివరించారు.

# వైఎస్ జగన్‌కు చెల్లెలు షర్మిల కౌంటర్...

మూడు ప్రశ్నలతో కూడిన లేఖను ఆమె రాశారు. కుటుంబ విషయాలను జగన్ రోడ్డు మీదకు తీసుకువచ్చారు. అది చాలదన్నట్లు ఇప్పుడు కోర్టుల వరకు తీసుకెళ్లారని విమర్శించారు. చెల్లిపై ప్రేమతో జగన్ షేర్లు బదిలీ చేశారనేది పచ్చి అబద్ధమని కొట్టిపారేశారు. తాను చేస్తున్న ఆరోపణల వెనుక ఆస్తులను లాక్కోవడానికి కారణంగా చెబుతున్నారని, ఇది వాస్తవం కాదని స్పష్టం చేశారు.ఈడీ కేసులు బెయిల్ రద్దవుతుందని కారణాలు చెబుతున్నారని ఆరోపించారు. సరస్వతి కంపెనీ షేర్లను ఈడీ అటాచ్ చేయలేదని, వివరించారు. రూ. 32 కోట్ల విలువైన కంపెనీ భూమిని ఈడీ అటాచ్ చేసిందని వెల్లడించారు. కంపెనీ షేర్లను ఎప్పుడూ ఈడీ అటాచ్ చేయలేదని అన్నారు. ఏ సమయంలోనైనా షేర్లను బదిలీ చేసుకోవచ్చని పేర్కొన్నారు.

ఏ కంపెనీ ఆస్తులనైనా ఈడీ అటాచ్ చేసినా షేర్ల బదిలీని ఆపలేదని షర్మిల వివరించారు. 2016లో ఈడీ అటాచ్ చేసినందున షేర్ల బదిలీ చేయకూడదని జగన్ వాదిస్తున్నారని ఆరోపించారు.

# నవంబర్ 21 నుంచి నీటి సంఘాలకు ఎన్నికలు...

## - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...

**అక్షరవిజేత,భీమవరం:**



నేడు జిల్లాలో నీటి వినియోగ దారుల సంఘాల ఎన్నికల నిర్వహణకు రెవెన్యూ, నీటిపారుదల అధికారులు సమిద్ధిగా కృషి చేసి ఈనెల 31వ తేదీ నాటికి ప్రాదేశిక నియోజకవర్గాల జాబితాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అదికారు లకు ఆదేశించారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలో నీటి వినియో గదారుల సంఘాల ఎన్నికల ప్రక్రియపై రెవెన్యూ జలవనరుల శాఖ అధికా రులతో సమావేశంఏర్పటు చేసారు. అనంతరం సాగు నీటి సంఘాల ఎన్నికలను 2016లో నిర్వహించడం జరిగిందన్నారు. మరల 2024లో నిర్వహించుకుం టున్నామని అన్నారు.దీనిలో భాగంగా ఆయా మండలాలకు తహశీల్దారులను,జలవ నరుల శాఖ ఏ.ఈలను ఆధ రైజ్డ్ అధికారులుగా నియమిం చడంజరిగిందన్నారు. నీటి వినియో గదారుల సంఘాల ఎన్నికల ప్రక్రియ అక్టోబర్ 21న ప్రారంభ మైందని, నవంబర్ 29తో ముగుస్తుందన్నారు. నీటి తీరువా వసూలు, శివారు భూములకు నీటి విడుదల తదితర అంశాలను, నీటి పంపిణీ సంఘాల ద్వారా నిర్వహించడం జరుగుతుం దన్నారు. సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనం దున రెవెన్యూ, నీటి పారుదల అధికారులు సమిష్టిగా కృషి చేసి స్థానిక ఆయకట్టు , రెవెన్యూరికార్డులు ఆధారంగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఎన్నికల అంశాలపై క్రింది స్థాయి అధికారులకు ఆర్టీవోలు తగు అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. ప్రాజెక్టుకమిటీ ఒకటి ఉండగా దాని పరిధిలోపంపిణీ కమిటీలు 20 ఉన్నాయని అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో 14 ఏలూరు జిల్లాలో 4,తూర్పుగోదావరి జిల్లాలో రెండు ఉన్నాయని ఆమె వివరించారు. జిల్లాలో మొత్తం 112 నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయగా వాటిలో 98 మేజర్ ఇరిగేషన్, 14 మైనర్ ఇరిగేషన్ సంఘాలు ఉన్నట్లు తెలిపారు. ప్రాదేశిక నియోజక వర్గాల పరిధిలో 98,డబ్ల్యుఎలకు 12 మంది వంతున సభ్యులు, 14 డబ్ల్యుఎలకు 6మండి వంతున సభ్యులుంటారని కలెక్టర్ తెలిపారు. మొత్తం 1260 మంది సభ్యులుంటారని వివరిం చారు. ఇప్పటికే నోడల్ అధికారులను, మాస్టర్ ట్రైనర్లను గుర్తించి నియమించడం జరిగింద న్నారు. ఓటర్ల జాబితా తయారు చేసిన అనంతరం తహశీల్దారు కార్యాలయం, ఎంపిడివో కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయ ములందు ఓటర్ల జాబితాను తప్పక ప్రదర్శించాలని కోరారు. అర్హులైన ఏ ఒక్క ఓటరును వదలకుండా ఓటర్ల జాబితాలో చేర్చాలని కోరారు. ఎన్నికల నిర్వహణకు ఒక గెజిటెడ్ అధికారిని ఎన్నికల నిర్వహణా ధికారిగాను,, సహ ఎన్నికల అధికారిని నియమించడం జరుగుతుందన్నారు.ఒక సహాయాధికారిని నియమిం చడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం ఆయా మండలాల తహశీ ల్దారులు సమన్వయం చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఓటు హక్కు పొందటానికి భూమి విస్తీర్ణ పరిమితి లేదన్నారు. అక్టోబర్ 22 నుంచి 31వ తేదీ వరకూ జలవనరుల శాఖ సహ ఇంజనీరు తహశీల్దారు ద్వారా ప్రాదేశిక నియోజకవర్గాల వారిగా జాబితా సిద్ధం చేసి అక్టోబర్ 31వ తేదీన ప్రాదేశిక నియోజవర్గాల జాబితా సిద్ధం చేసి ప్రకటించడం జరుగుతుం దన్నారు. నవంబరు 1,2 తేదీల్లో అభ్యంతరాలు ప్రకటన మూడో తేదీన అభ్యంతరాలు పరిష్కారం, అనంతరం మూడో తేదీనే ప్రాదేశిక నియోజక వర్గాల తుది ప్రకటన చేయడం జరుగుతుందన్నారు. నవంబరు 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకూ భూయజమానుల జాబితా, ఓటర్ల జాబితాను ఆధరైజ్డ్ రెవెన్యూ అధికారుల ద్వారా తయారు చేయడం జరుగుతుం దన్నారు. నవంబరు 11,12 తేదీలలో ఓటర్ల జాబితాపై అభ్యంత రాలు, 13వ తేదీన అభ్యం తరాల పరిష్కారం, అదే రోజు ప్రాదేశిక నియోజక వర్గాల వారిగా తుది ఓటర్ల జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు. తుది ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను నవంబర్ 14,15 తేదీల్లో సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికా రులకు సమర్పించాల్సి ఉంటుందన్నారు. నవంబర్ 16,17 తేదీలలో అభ్యం తరాలు పరిష్కారం చేయడం జరుగుతుందని కలెక్టర్కు వివరించారు. నవంబర్ 20వ తేదీన నీటి వినియోగదారుల సంఘాలకు, నీటి పంపిణీ కమిటీలకు ప్రాజెక్టు కమిటీలకు, ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందన్నారు.నవంబరు 21 నుంచి 23వ తేదీ వరకూ అన్ని నీటి వినియోగదారుల సంఘాల్లోని నభ్యులు అధ్యక్ష, ఉపా ధ్యక్షులను ఎన్నుకుం టారు. నవంబరు 24 నుంచి 26 తేదీల వరకూ నీటి పంపిణీ సంఘాలకు, నవంబర్ 27 నుంచి 29 వరకూ ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు జరుగు తాయని కలెక్టర్ కు వివరిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్డిఓ జె. ఉదయ భాస్కరరావు, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి పి. నాగార్జునరావు, ఆర్డీవోలు దాసిరాజు, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, వై.భవాని శంకరి, ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎ. వి. వెంకటేశ్వ రరావు, జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్లు, నీటిపారుదల శాఖ డిఈలు, ఏ ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# బాలదుర్గమ్మ ఆలయంలో ఎమ్మెల్యే మద్దిపాటి తులాభారం.

**అక్షర విజేత, దేవరపల్లి.**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం లో దేవరపల్లి శ్రీ బాల దుర్గమ్మ ఆలయాన్ని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు గురువారం సందర్శించారు. వీరికి ఆలయ కమిటీ సభ్యులు పూర్ణ కుంభాభిషేకంతో ఘన స్వాగతం పలికారు అనంతరం బాల దుర్గమ్మ ఆలయంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు అనంతరం పటిక బెల్లం తో తులాభారం కార్యక్రమాన్ని ఎమ్మెల్యేకు నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ ఆలయాన్ని సందర్శించడం ఎంతో ప్రశాంతంగా ఉందని. నా విజయం కోసం పని చేసిన ప్రతి ఒక్కరు కి కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా బాలదుర్గమ్మ ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో. జనసేన నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డి గర్ల సువర్ణ రాజు, తెలుగుదేశం మండల అధ్యక్షులు ఆంద్రు అనిల్, గనిమని హరికృష్ణ, యాగంటి వెంకటేశ్వరరావు, కొండపల్లి దొరయ్య, కట్రు భీమరాజు, తెలుగుదేశం యువనేత ఉప్పులూరి నోమేంద్ర రామారావు, ఆలయ కమిటీ



సభ్యులు కామిశెట్టి సత్యనారాయణ, కామిశెట్టి దుర్గారావు, పైడికొండల వెంకటేశ్వరరావు, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు దున్నా సుమన్ బాబు తదితర ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు

# ఉత్తరం..మధుర జ్ఞాపకం
# కనుమరుగవుతున్న పోస్ట్ బాక్సులు

**అక్షర విజేత,ప్యాపిలి:**

తోకలేని పిట్ట ఎగరలేకపోతుంది..20 ఏళ్ల క్రితం ఎంతో ఆదరణ పొందిన,నిత్యజీవితంలో భాగమైన ఉత్తరం కనుమరుగైంది. ఎంతలా అంటే.. నేటి తరానికి ఉత్తరం ఎలా ఉంటుందో కూడా తెలియనంతగా దూరమైంది. సాంకేతిక పెరగడం, సెల్ ఫోన్లు వినియోగం విస్తృతమువడంతో ఉత్తరం మరుగున పడిపోయింది. సమాచారం తెలుసుకోవడానికి పంపడానికి ఉత్తరం ద్వారా రోజుల తరబడి సమయం పట్టేది. నేడు క్షణాల్లో చేరవేస్తున్నారు. దీంతో ఉత్తరానికి ఆదరణ తగ్గి టెక్నాలజీ విస్తృతమైంది. గతంలో పండగలు ప్రత్యేక సందర్భాల్లో శుభాకాంక్షలు తెలపడానికి యోగక్షేమాలు సమాచారం చేరవడానికి ఉత్తరం మధ్యవర్తిత్వం వహించేది. ఉత్తరం ద్వారానే వివరాలు తెలిసేవి, నాడు లేఖను ఆసక్తిగా చదివేవారు. ఇక ఉత్తరం రాయడంలో కొందరి శైలి చదివించేలా చేసేది. దీంతో రాతకు కూడా ప్రాధాన్యత ఉండేది. తమకు వచ్చే లేఖలను ఆసక్తిగా చదువుకొని భద్రంగా దాచుకునే వారు ఎందరో, గుర్తు వచ్చినప్పుడు వాటిని తీసి చదువుకొని తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకునేవారు. స్మార్ట్ ఫోన్ల జోష్........స్మార్ట్ ఫోన్ జోష్ లేఖల మునుగడకు ముప్పు గంటలు స్మార్ట్ ఫోన్లతో అరకొరక సందేశాలు పంపడం లోనే ఆనందాన్ని వెతుకుంటున్న విద్యార్థులు, యువత ఉత్తరాల ప్రాధాన్యాన్ని. అందులోని ఆనందాన్ని తెలుసుకోలేకపోతున్నారు. సాంకేతికత విరజిల్లుతోన్న ఈ రోజుల్లో పాత జ్ఞాపకాల సంగతి పక్కన పెడితే, ఎలాంటి సమాచారైన క్షణాల్లో చేరుతుందనేది కొందరి వాదన, అప్పట్లో ఉత్తరాలు పోస్ట్ చేస్తూ నాలుగైదు రోజుల తర్వాత చేరేవి, కానీ ప్రస్తుత క్షణాల్లోనే సమాచారం వస్తుంది కదా! అని చెబుతున్నారు. మనియార్డర్ మనుగడ కరువైంది. ఫోన్పే,గూగుల్ పే వంటి సౌకర్యాలతో ఎంఓ వినియోగం కనుమరుగైంది. జపోస్టల్ పథకాలుజ......తపాలా కార్యాలయంలో ప్రస్తుతం రూ.2.35 విలువ గల పోస్టు కార్డును సామాన్యుల కోసం రూ.0.50 విక్రయిస్తున్నారు. ఇన్లాండ్ కవర్ రూ.2.50, ఎన్వలప్ రూ.5(20 గ్రామంలో వరకూ), అదనంగా ప్రతి 20 గ్రామాలకు రూ.5 స్టాంప్ జత చేయాలి. ఆమెజాన్, ఫ్లిప్ కార్డు తదితర సౌకర్యాల తరహాలో పోస్టల్ శాఖలో పార్సిల్ డైరెక్టరేట్ సౌకర్యం ఉంది. రిజిస్టర్డ్ న్యూస్ పేపర్ రూ.0.25కు బట్వాడా, బుక్పోస్ట్



50 గ్రాముల వరకూ రూ. ధర 4 నిర్ణయించారు. నిర్ణీత సమయానికి చేరవేసి స్పీడ్ పోస్ట్ సౌకర్యం వంటివి తపాలా శాఖలో ఉన్నాయి. (ఐపిపిబి) ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ రూ.200 అకౌంట్ చేస్తున్నా, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. సంవత్సరానికి రూ.500 అకౌంట్ కు జత చేస్తే ప్రమాదవశాత్తు ఆ వ్యక్తి మరణిస్తే అతని కుటుంబానికి 10 లక్షల బీమా వర్తిస్తుంది.పిల్లల నుంచి వయోవృద్ధుల వరకు ప్రయోజనకర డిపాజిట్ పథకాలు ఉన్నాయి. ఉత్తరం అద్భుతమైన జ్ఞాపకం, ప్రస్తుతం టెక్నాలజీ పెరిగే కొద్దీ కాగితాన్ని పక్కనపెట్టి స్మార్ట్ ఫోన్ లకు పని చెబుతున్నారు. ప్రతి చిన్న విషయాన్ని వాట్సాప్, ఫేస్ బుక్,సెల్ఫోన్ మెసేజ్ ద్వారా చేరవేస్తున్నారు. వీటి వినియోగం పెరగడంతో లేక మరుగున పడిపోయింది. నేటి తరానికి వాటి గురించి తెలియజేయాల్సిన అవసరం ఉంది.అదో తీపి గుర్తు....మనలోని భావాలు, ఎదుటి వారికి నేరుగా చెప్పలేని విషయాలను ఉత్తరాల ద్వారా చక్కగా వ్యక్తీకరించవచ్చు. ఉత్తరం'ఓ' మధుర జ్ఞాపకం. మన తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు...ఎవరికీ రాసినా అదొక తీపి గుర్తు,లేక రాయడం, చదవడం భాషపై పట్టు పెంచుతాయి. ఈ విషయాన్ని నేటి తరం యువత గుర్తించి మళ్లీ ఉత్తరాలు రాసే సంస్కృతి తీసుకురావాలి.

# ప్రజలకు మౌలిక. సదుపాయాలు కల్పనే ఎన్డీఏ కూటమి లక్ష్యం.
# ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

**అక్షర విజేత, దేవరపల్లి.**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి చంద్రబాబు నాయుడు కాలనీలో గురువారం జాతీయ ఉపాధి హామీ పథకంలో పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లకు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ఎన్డీఏ కూటమి లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అనిల్, గన్ని మనీ హరికృష్ణ, గోపాలపురం జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు, గ్రామ సర్పంచ్ కె వీర కుమారి, మండల ఇంజనీరింగ్ అధికారి బి. వినోద్ కుమార్, ఏపీవో శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ నాయకులు, యాగంటి వెంకటేశ్వరరావు, గద్దె సుబ్రహ్మణ్యం, కట్రూ భీమరాజు, కొండపల్లి దొరయ్య, యాగంటి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి నెట్ట రవి కిషోర్, సచివాలయ



ఉద్యోగులు. శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు

# గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పన ప్రభుత్వ లక్ష్యం.
# గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.

**అక్షర విజేత, దేవరపల్లి.**

గ్రామాల్లో ప్రజలు కు మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. దేవరపల్లి మండలం దేవరపల్లి గోపాలపురం రోడ్లో. వెంకటేశ్వర నగర్ లో 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ రోడ్లకు గోపాలపురం ఎమ్మెల్యే మద్ది పాటి వెంకటరాజు భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేవీకే దుర్గారావు, సర్పంచ్ కె వీర కుమారి, జడ్పిటిసి పి స్వర్ణలత, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆంద్రు అనిల్, గన్నమని హరికృష్ణ, జనసేన నియోజవర్గ ఇన్చార్జ్ డి . సువర్ణ రాజు, బిజెపి నాయకులు డి సుమన్ బాబు, కొండపల్లి దొరయ్య, కె. భీమరాజు, యాగంటి వెంకటేశ్వరరావు, ఉప్పులూరి రామారావు, జనసేన నాయకులు కంబాల సత్తిబాబు, దేవరపల్లి కార్యదర్శి నెట్టా రవికుమార్, ఎన్ ఆర్ జి ఎస్ అధికారులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు,



ఉద్యోగులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## విజయవాడ వరద బాధితులకు విద్యార్థులు
# ఆర్థిక సహాయం



**అక్షర విజేత, దేవరపల్లి.**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి శ్రీ సత్య సాయి బాబా హై స్కూల్ కరస్పాండెంట్ సత్తి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల సహాయార్థం స్కూల్లో చదువుతున్న విద్యార్థులు వరద బాధితులకు చేదోడుగా మేమున్నామంటూ ముందుకు వచ్చారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వరద బాధితుల సహాయార్థం సేకరించిన ఎనిమిది వేల రూపాయల చెక్కును గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్కూల్ కరస్పాండెంట్, సహాయం అందించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం లో ప్రారంభమైన సిసి రోడ్డు పనులు



**అక్షర విజేత జీలుగుమిల్లి.**

జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెంలో మొదలైన సిసి రోడ్డు పనులు గ్రామ ప్రెసిడెంట్ వనమా రాంబాబు జనసేన పంచాయతీ పార్టీ అధ్యక్షుడు రాయి సుబ్బారావు. కూటమి నాయకుల ఆధ్వర్యంలో పనులు ప్రారంభించడం జరిగింది

## భారీ వర్షాలకు ముంపునకు గురికాకుండా చర్యలు చేపట్టాం.



**అక్షర విజేత, దేవరపల్లి.**

భారీ వర్షాలకు ముంపునకు గురవుతున్న ప్రాంతాల్లో సమస్య పరిష్కారానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు దేవరపల్లి మండలం దేవరపల్లి ఎస్సీ ప్రాంతంలో భారీ వర్షాలకు సరియైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో చిన్నపాటి వర్షానికి ముంపుకు గురవుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి ఎన్ ఆర్ జి ఎస్ పథకంలో 40 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించనున్న కల్వర్టు నిర్మాణానికి గురువారం గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొన్ని ప్రాంతాలు ముంపుకు గురై ప్రజలు అవస్థలు పడ్డారని వాటి పరిష్కారం కోసం ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి కల్వర్టు నిర్మాణం చేపడుతున్నామని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేవీకే దుర్గారావు, జడ్పిటిసి పి స్వర్ణలత, గ్రామ సర్పంచ్ కె వీర కుమారి, ఎన్ డి ఏ కూటమి నాయకులు డి సువర్ణ రాజు, గన్ని మని హరికృష్ణ, యాగంటి వెంకటేశ్వరరావు, తదితర ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, మండల ఇంజనీరింగ్ అధికారి బి. వినోద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి నెట్ట రవికిషోర్, ఏపీవో శ్రీనివాస్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సచివాలయ ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో జనసేన పార్టీ నాయకులు హరివర్ధన్ పుట్టినరోజు వేడుకలు...

# ఎన్డీఏ మహాకూటమి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

## మైలవరం శాసనసభ్యులు కృష్ణప్రసాదు పిలుపు

**అక్షర విజేత మైలవరం ప్రతినిధి**

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్, గ్రాడ్యుయేట్ (పట్టభద్రుల) ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ మహాకూటమి గెలుపే లక్ష్యంగా పని చేయాలని, పట్టభద్రులైన ప్రతి ఒక్కరి ఓటు నమోదు అయ్యేలా చూడాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు కూటమి నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మైలవరం నియోజకవర్గంలో జరిగిన పట్టభద్రుల ఓటు నమోదు అవగాహన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం పాల్గొన్నారు.విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటుహక్కు నమోదు సహాయ కేంద్రంలో శాసనసభ్యులు కృష్ణప్రసాదు పాల్గొని ఓటు హక్కు దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ..నవంబరు 6 వరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. నవంబర్ 23న ఓటర్ల జాబితా ముసాయిదా ప్రకటన...డిసెంబర్ 9 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారన్నారు. డిసెంబర్ 30న ఓటర్ల తుది జాబితా ప్రకటన ఉంటుందన్నారు. వచ్చే ఏడాది మార్చిలో ఎన్నికలు నిర్వహిస్తారని అన్నారు.ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికకు అర్హులైన గ్రాడ్యుయేట్స్ అందరూ మీ ఓటు నమోదు చేసుకోవాలని మైలవరం నియోజకవర్గ పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు.ఓటు నమోదు చేసుకునే పట్టభద్రులు 2021 నవంబరు 1 లోపు డిగ్రీ/ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ ఎన్నికలకు తప్పనిసరిగా నూతనంగా ఓటు నమోదుకోవాలన్నారు. పాత ఎమ్మెల్సీ ఎన్నికల్లో



ఓటు చెల్లదన్నారు. ఫారం 18 సమర్పించాలని సూచించారు. తగు ధ్రువీకరణ పత్రాలు సమర్పించి తాజాగా ఓటు హక్కు పొందాలన్నారు. ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్ లలో ఎలాగైనా ఓటుహక్కు పొందవచ్చున్నారు.ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల అభ్యర్థిగా ఎన్డీఏ మహాకూటమి బలపర్చిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా) పోటీ చేస్తున్నారని, అందరూ ఆయన ఘన విజయానికి కృషి చేయాలన్నారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు పుట్టిన తేదీ సర్టిఫికెట్...గ్రామ పంచాయతీల్లో ఇచ్చేలాగా చర్యలు చేపట్టండి...

### ఆధార్ అప్డేట్ వల్ల తీవ్ర ఇబ్బందులు...

## ఏఐవైఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోట్రెష్...

**అక్షర విజేత రాయదుర్గం :**

కనేకల్ మండలం లోని విద్యార్థిని విద్యార్థులకు సంబంధించిన ఆధార్ కరెక్షన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. బుధవారం ఏఐవైఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోట్రెష్ మాట్లాడుతూ. 2008 సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ అయినా విద్యార్థులకు డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ లేకపోవడంతో గతంలో అంగన్వాడీల కేంద్రాలకు పుట్టిన పిల్లల తేదీని సమయాన్ని ఆయా తల్లిదండ్రులు బంధువులు వెళ్లి నమోదు చేసేవారిని అంగన్వాడీల టీచర్లు రాసిచ్చిన దాన్ని స్కూల్ లోకి వెళ్లి ఎంటర్ చేయించి అడ్మిషన్ పొందే వెసులుబాటు ఉండేది కానీ స్కూల్లో పేరు ఒకటి పుట్టిన తేదీ ఒకటి తల్లిదండ్రులు పేర్లు కొన్ని తప్పిదాలు ఉండడంతో ప్రస్తుత ఆదార్ లో ఒకలాగా ఉండడం తో విద్యార్థిని విద్యార్థులకు ఆధార్ లు అప్డేట్ కావడం లేదు ప్రస్తుతం ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి ఒక డేట్ అఫ్ బర్త్ సర్టిఫికేట్ తీసుకొని రావాలంటే తన కుటుంబ వివరాలు మొత్తం ఒక పెద్ద ఫైల్ లాగా రెడీ చేసుకుని వెళ్తే సర్టిఫికెట్ రావడానికి కనీసం నెల సమయం పైనే పడుతుంది అని తెలిపారు. ఇలాంటి పరిస్థితులలో కనీసం రోజుకి మండల వ్యాప్తంగా ఆధార్ అప్డేట్లు చేసిన కేవలం 20 నుంచి 30 లోపే అవుతున్న సందర్భాలు ఉన్నాయని చెప్పారు. కనేకల్ మండలం లో ఏ ప్రభుత్వ హైస్కూల్ గాని ప్రాథమిక పాఠశాలలో కావచ్చు కనీసం ఒక స్కూల్ నుంచి 50. 100. మంది దాకా ఆధార్ అప్డేట్ల ఉన్న విద్యార్థులు పరిస్థితులు ఏర్పడ్డాయి. పూర్తి వివరాలు సక్రమంగా ఉంటే తప్ప రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం పథకం కింద వదిలే నగదు తల్లిదండ్రుల బ్యాంక్ అకౌంట్లలోకీ నగదు జమ కాదు ఇలాంటి పరిస్థితుల్లో ప్రత్యామ్నాయంగా అధికారులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు



సచివాలయల ద్వారా పుట్టిన తేదీ తల్లిదండ్రుల పేర్లు మార్పులు చూపించాల్సిన పరిస్థితి ఉండదని అన్నారు.ఆన్లైన్ సెంటర్లలో ఫెక్ లింకులతో డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్లు చేస్తామని 2000. నుంచి 6000. వరకు నగదు వసూలు చేసే సందర్భాల్లో ఉన్నాయని
ఏఐవైఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోట్రెష్ తెలిపారు

### రెండు నియోజకవర్గ రైతులను ఆదుకుంటాం:

### రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు...కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అలిమినేని సురేంద్రబాబు...

**అక్షర విజేత రాయదుర్గం :**

గుమ్మఘట్ట మండలంలోని. భైరవానితిప్ప ప్రాజెక్టు కర్ణాటక ప్రాంతంలో భారీగా కురిసిన వర్ష ప్రభావం వల్ల జలకళగా మారిన భైరవానితిప్ప ప్రాజెక్టు. రాయదుర్గం కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, అలిమినేని సురేంద్రబాబు. ఆధ్వర్యంలో ఘనంగా భైరవానితిప్ప ప్రాజెక్టుకు గంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ త్వరలో బీటీపీ ప్రాజెక్టుకు జీడిపల్లి రిజర్వాయర్ నుండి బీటీపీ ప్రాజెక్టుకు నీరు అందించి ప్రజలను ఆదుకునేందుకు తగు చర్యలు చేపడతామని వారు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా బీటీపీ ప్రాజెక్టు రెండు గేట్లను ఎత్తి వేదవతి అగ్రికి వీరుడు విడుదల చేశారు. ఏ విధంగా ప్రాజెక్టుకు గల ఎగకు ఎగువ కాలువ లను గంగ పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి దగ్గర నిధులు తీసుకువచ్చి బీటీపీ కాలువ పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారు.ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల బీటీపీ పూర్తి స్థాయిలో నిండి ఉండటంతో ఇప్పటికే అధికారులు రెండు గేట్లు ఎత్తి నీటిని దిగువన హగరి నదికి వదులుతుండగా నేడు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, రాయదుర్గం



ఎమ్మెల్యే, కాలువ శ్రీనివాసులు బీటీపీ క్రస్ట్ గేట్ల వద్ద, కుడి, ఎడమ కాలువల వద్ద గంగమ్మకు జలహారతి నిర్వహించారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ. బీటీపీ డ్యామ్ నుంచి కుడి కాలువకు నీటిని వదలడం నా అదృష్టంగా బావిస్తునని అన్నారు. ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు బీటీపీ డ్యామ్ కు 2 టీఎంసీ. నీళ్లు వచ్చాయని చాలా సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి కాల్వ సన్ అన్న మండల కన్వీనర్ గుమ్మగట్ట మండల గిరి మల్లప్ప, దానవేంద్ర , స్థానిక సర్పంచ్ కేకే విజయలక్ష్మి, ఎంపీపీ భవాని, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### స్నేహశీలి, సేవాతత్పరుడు, నిబద్ధత పని చేసే వ్యక్తి

## పత్తి హరివర్ధన్...



**అక్షరవిజేత,భీమవరం :**

స్నేహశీలి, సేవాతత్పురుడు, నిబద్ధత పని చేసే వ్యక్తి పత్తి హరివర్ధన్ అని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జనసేన పార్టీ పట్టణ కార్యదర్శి పత్తి హరివర్ధన్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా కేక్ కట్ చేసి హరివర్ధన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. హరివర్ధన్ మరెన్నో పుట్టినరోజు వేడుకలను జరుపుకుని మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ విజయలక్ష్మి, పొత్తూరి బాపిరాజు, వబిలిశెట్టి రామకృష్ణ, మండల అధ్యక్షులు మోకా శ్రీనివాస్, యర్రంశెట్టి శివకృష్ణ, కునా శ్రీనివాస్, జీవిఐటి అప్పారావు, రాయలం సూరిబాబు, వీరమల్లు శ్రీను, దారబత్తుల నాగ శ్రీనివాస్, మేర్ల ప్రవీణ్, చెరుకువాడ సతీష్, చినిమిల్లి గౌతమ్, బాదంపూడి దుర్గారావు, కొట్టాడ సునీల్, భాస్కరరావు, కొప్పినిడి శ్రీనివాసరావు, రెడ్డి సత్తిబాబు, విజ్జురోతి రాఘవులు, కల్పన, చినమిల్లి ప్రతిభ, చినమిల్లి వల్లి, వాసంశెట్టి పూర్ణిమ, తులసి, పవని, బిందు, ఆకుల కృష్ణ పాల్గొన్నారు.

### లింక్ వర్కర్ స్కీం ప్రాజెక్ట ద్వార కిషోర బాల బాలికలకు హెచ్ఐవి

### ఎయిడ్స్ పై మీకు తెలుసా అనే కార్యక్రమం



**అక్షర విజేత పసుమర్రు**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (దిశ) పర్యవేక్షణలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ప్రాజెక్టు ఆధ్వర్యం ఈ రోజు చిలకలూరిపేట మండలం పసుమర్రు గ్రామం శ్రీ మద్ది కామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు కిషోర బాలబాలికలకు "మీకు తెలుసా "అనే కార్యక్రమం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్య క్రమం నిర్వహించటం జరిగిందిఈ కార్యక్రమంలో ఐసిటిసి కె హనుమంతరావు మాట్లాడుతూ యువకులు హెచ్ఐవి పట్ల అప్రమత్తంగా ఉండాలని చిన్న వయసులోనే మంచి ప్రవర్తన కలిగి ఉండాలని చెడు అలవాట్లకు బానిసలు కాకూడదని, హెచ్ఐవి ఎయిడ్స్ అనేది సురక్షితంగానే లైంగిక సంబంధాలు ,కలుషిత రక్త మార్పిడి , కలుషితమైన సూదులు సిరంజిలు వలన ,హెచ్ఐవి తో ఉన్న తల్లిదండ్రుల నుండి పుట్టబోయే పుట్టబోయే పిల్లలకు వస్తుందని సూచించారు అదేవిధంగా సీజనల్ వ్యాధులు మరియు టిబి వ్యాధి పట్లపట్ల విద్యార్థుల కు అవగాహన కలిగించారుఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం ఎడవల్లి హనుమంతరావు, డి పద్మావతి యన్ యస్ టీచర్, జోనల్ సూపర్వైజర్ బి నాగేశ్వరరావు క్లస్టర్ లింక్ వర్కర్ ఎం మెర్సీ మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు

### అందరూ మెచ్చే అభిమానించే నటులు ప్రభాస్ .. ఎమ్మెల్యే అంజిబాబు...

### భీమవరంలో యాంకర్ రవి, జబర్దస్త్ రాకేష్, లహరిలతో సెలబ్రేషన్స్....



**అక్షరవిజేత,భీమవరం :**

రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టినరోజు సంధర్భంగా భీమవరం మార్కె ట్ యార్డులో సినీనటులు యాంకర్స్ తో సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) మాట్లాడుతూ ప్రభాస్ పుట్టినరోజు తో దీపా వళి పండుగ ముందుగానే వచ్చినట్లు కనిపిస్తుందని, ప్రభాస్ మరెన్నో పుట్టినరోజు వేడుకలను జరుపుకుని మరెన్నో చిత్రాల్లో నటించాలని అన్నారు. అందరూ అదరించే అభిమానించే నటులు ప్రభాస్ అని అన్నారు. అనంతరం యాంకర్ రవి, లహరి,జబర్దస్త్ రాకేష్, డి షో డ్యాన్సర్ లతో వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎపిసీసీఐ చైర్మన్ మంతెన రామరాజు, జనసేన జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, పట్టణ అధ్యక్షులు చెనమల్ల చంద్రశేఖర్, బండి రమేష్ కుమార్, పొత్తూరి బాపిరాజు, ఎమ్మెల్సీ చిరంజీవి రావు, ఇందుకూరి సుబ్రహ్మణ్య రాజు, ఉండి వాసు ల్, ప్రభాస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ప్రత్తిపాటి పుల్లారావు

**అక్షర విజేత చిలకలూరిపేట**

చిలకలూరిపేట నియోజకవర్గం పలువురుముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ప్రత్తిపాటి పుల్లారావుచిలకలూరిపేట నియోజకవర్గంలోని పలువురు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను మాజీ మంత్రి వర్యులు, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు అందించడం జరిగింది. చిలకలూరిపేట పట్టణానికి చెందిన షేక్ నాగూర్ సుభాని ఎల్.ఓ సి 1,67,400 చిలకలూరిపేట మండలం లోని వేలూరు గ్రామానికి చెందిన కట్టా అరుణ కుమారికి ఎల్.ఓ.సి 2,17,200, బొప్పూడి గ్రామానికి చెందిన గుంటూరు సులోచనకు ఎల్.ఓ.సి 1,08,600, పూసల హరిబాబుకు ఎల్.ఓ.సి 2,17,200, యడ్లపాడు గ్రామానికి చెందిన సోమరాజు సుబ్రమణ్యం కు 1,00,000, జగ్గాపురం గ్రామానికి చెందిన కారసాల బ్లెస్సీ కు ఎల్ ఓ సి 2,20,000, నాదెండ్ల కొరివి రాజమ్మకు 2,17,200 తుబాడు గ్రామానికి చెందిన షేక్ ముబీనా గారి కుమార్తె కు 1,20,000 అందించడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను మాజీ మంత్రి వర్యులు, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు అందించడం జరిగింది. చిలకలూరిపేట పట్టణానికి చెందిన షేక్ నాగూర్ సుభాని ఎల్.ఓ.సి 1,67,400 చిలకలూరిపేట మండలం లోని వేలూరు గ్రామానికి చెందిన కట్టా అరుణ కుమారికి ఎల్ ఓ.సి 2,17,200, బొప్పూడి గ్రామానికి చెందిన గుంటూరు



సులోచనకు ఎల్.ఓ సి 1,08,600, పూసల హరిబాబుకు ఎల్.ఓ.సి 2,17,200, యడ్లపాడు గ్రామానికి చెందిన సోమరాజు సుబ్రమణ్యం కు 1,00,000, జగ్గాపురం గ్రామానికి చెందిన కారసాల బ్లెస్సీ కు ఎల్.ఓ.సి 2,20,000, నాదెండ్ల కొరివి రాజమ్మకు 2,17,200 తుబాడు గ్రామానికి చెందిన షేక్ ముబీనా గారి కుమార్తె కు 1,20,000 అందించడం జరిగింది.

# పోలీసుల సంస్మరణ దినోత్సవం...

**అక్షర విజేత రాయదుర్గం :**

74. ఉడేగోళం గ్రామంలో ఉన్న కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్సిసి విభాగం ఆధ్వర్యంలో పోలీసుల సంస్మరణ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్. రఘురామమూర్తి ప్రసంగిస్తూ ప్రజలందరూ ప్రశాంతంగా జీవించాలంటే దానికి పోలీస్ వ్యవస్థ కారణమని విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసుల్ని మనం వారి సేనలను, త్యాగాలను గుర్తించి స్మరించుకొని నివాళులు అర్పించాలని కోరారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాయదుర్గం టౌన్ సీఐ జయ నాయక్. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ భారత దేశ సరిహద్దుల్లో యుద్ధాలు సంభవించినప్పుడు మన సిపాయిలు ఎంతోమంది ప్రాణాలు అర్పించడం జరిగిందని అన్నారు. వారి త్యాగాలని స్మరించు కుంటామని అలాగే పోలీసులు కూడా వరదలు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు, రెండు వర్గాలకు మధ్య ఘర్షణ తలెత్తినప్పుడు, నక్సలిజం, టెర్రరిజంల నుండి, బాంబులను నిర్వీర్యం చేసే టపుడు ప్రజలను రక్షించే క్రమంలో తమ శరీర అవయవాలను, ప్రాణాలను పోగొట్టుకుంటారని వీరి త్యాగాలను ,వీరి సేవలను స్మరించు కోవడం మానవ ధర్మమని అందుకే గురువారం పోలీసుల సంస్మరణ దినోత్సవం జరుపుకుందామని తెలిపారు. ప్రస్తుతం ఎన్నో రకాలైన నేరాలు జరుగుతున్నాయని నేరాలు చేసేటువంటి వారు ఎలాంటి ప్రయోజనం పొందకపోగా తమ జీవితాలను చేజేతులా నాశనం చేసుకుంటున్నారని ముఖ్యంగా విద్యార్థులు మంచి ప్రవర్తనతో మంచి ఆలోచనలతో మంచి అభిప్రాయాలతో మంచి స్నేహాలతో మంచి లక్ష్యాలతో పాజిటివ్గా వ్యవహరించి జీవితాలని ఆనందమయం చేసుకోవాలని, చెడు వ్యసనాలకు బానిసలు క కాకుండా, చెడు మార్గాల్లో వెళ్లకుండా , బీరు బిర్యానీ



సంస్కృతికి అలవాటు పడకుండా గ్రూప్ వన్ , గ్రూప్ టు మొదలైన మంచి ఉద్యోగాల్లో చేరడానికి అవసరమైన కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉదాహరణగా ఒక కేసు జరిగిన తీరును విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించి జాగరూకులను చేసారు. కళాశాల ప్రిన్సిపల్ మరియు విద్యార్థిని విద్యార్థులు మంచి సందేశము జీవితానికి పనికి వచ్చే విలువైన విషయాలని చెప్పినారని సీఐ జయా నాయక్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. శ్రీనివాసులు ఎన్సీసీ సిటిఓ జక్కల కిరణ్ అధ్యాపకులు డా లక్ష్మీనారాయణ, పరీషా, గోవర్ధన్ ,మల్లికార్జున,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి. నారాయణ మరియు ఎన్సిసి క్యాడేట్లు , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### భీమవరంతో ఎంతో అనుబంధం ఉంది... "క" చిత్రాన్ని విజయవంతం చేయండి .. హిరో కిరణ్ అబ్బవరం ...

## నాయుడు కుండ బిర్యానీలో సందడి చేసిన హిరో కిరణ్ అబ్బవరం...

**అక్షరవిజేత,భీమవరం :**

భీమవరంతో ఎంతో అనుబం ధం ఉందని, ఇప్పటికి నాలు గుసార్లు భీమవరం వచ్చనని,. నా మొదటి షార్ట్ ఫిలిమ్ "ఓ మనసా ఇటు రావే" భీమవరంలోనే చేశామని హిరో కిరణ్ అబ్బవరం అన్నారు. "క" చిత్రం ప్రమోషన్స్ లో భాగంగా భీమవరం నాయుడు గారి కుండ బిర్యానీలో హిరో కిరణ్ అబ్బవరం సందడి చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎస్ ఆర్ కళ్యాణ మండలం, సంక్రాంతి వేడుకలలో ఈ ప్రాంతానికి వచ్చానని, మీరు చూపించే ఆదరణ ఎప్పటికి మరవలేమని అన్నారు. ఈనెల 31న "క" చిత్రం విడుదల కాబోతుందని, ఈ చిత్రం విజయవంతం అవుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. 1977లోని కథ ఆధారంగా ఈ చిత్రాన్ని చేశామని, 3 గంటలకే చీకటి పడటం అప్పటి పోస్ట్ మేన్స్ ఇలా ఎన్నో సరికొత్త వింతలతో ఎంతో కష్టబడి ఈ చిత్రాన్ని చేశామని, ఈ చిత్రం గొప్ప విజయం అందిస్తారని కోరుకుంటున్నామని అన్నారు. అదే విధంగా ఈ చిత్రాన్ని చూసి ఆ టికెట్ రాష్ట్రంలోని నాయుడు కుండ బిర్యానీ 36 బ్రాంచ్ ల్లో ఎక్కడ చూపించా టికెట్ రాయితీ ఆహారాన్ని అందిస్తారని, ఈ అవకాశాన్ని కూడా అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నాయుడు కుండ బిర్యానీ ఫౌండర్ వర నాయుడు మాట్లాడుతూ "క" ఒక సరికొత్త చిత్రమని, చిత్రం పేరులోనే కొత్తదనం కనిపిస్తుందని, ఈ చిత్రం




గొప్ప చిత్రంగా నిలవాలని కోరుకుంటున్నామని అన్నారు. అదే విధంగా ఈ చిత్రం టికెట్ ను మా 36 బ్రాంచ్ లో ఎక్కడికైనా తీసుకుని వస్తే మీరు తినేవాటిలో టికెట్ రాయితీ అందిస్తామని అన్నారు.

## ప్రజా రక్షణలో పోలీసులకు పౌరులు సహకరించాలి .. సిఐ కాళీ చరణ్...

**అక్షరవిజేత,భీమవరం :**

ప్రజా రక్షణలో పోలీసులకు ప్రతి పౌరుడు సహకరించాలని రెండో పట్టణ సిఐ కాళీ చరణ్ అన్నారు. ఆర్ఆర్ డిఎస్ డిగ్రీ కళాశాలలో శ్రీవిజ్ఞానవేదిక, జిల్లా పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐ కాళీ చరణ్ మాట్లాడుతూ నేరాలు జరిగినప్పుడు చూసిన వారు నిర్భయంగా పోలీసుల కు చెప్పినప్పుడు నేరస్తులను అదుపులోనికి తీసుకోవచ్చు నని, ఎవరికి వారు మనకెం దుకులే అనుకుంటే నేరాలు అదుపులోకి రావని, ప్రజా క్షేమం కోసం పోలీసులు నిబంధనలు ప్రవేశపెడతారని అన్నారు. నిబంధనలను పాటించకపోతే చర్యలు తప్పవని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా వికేజే ప్రసూన మాట్లాడుతూ ప్రజా రక్షణలో పోలీసులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పోలీసు వ్యవస్థ - విది విధానాలపై 36 మంది




విద్యార్థులకు పోటీలను నిర్వహించామని, గెలుపొందిన వారికి ముగింపు రోజున బహుమతులను అందజేస్తామని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహిం చారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డా కే శ్రీనివాస్, పీ అమూల్య రావు, కొండ్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### దేశాల మధ్య సమైక్యతే ఐక్య రాజ్య సమితి ప్రధాన లక్ష్యం...




**అక్షరవిజేత,భీమవరం :**

దేశాల మధ్య సమైక్యత ప్రపంచ శాంతి ఐక్య రాజ్య సమితి ప్రధాన లక్ష్యమని భీమవరం సబ్ ట్రెజరీ ఆఫీసర్ అల్లూరి రవివర్మ అన్నారు. క్విట్ ఇండియా స్థూపం వద్ద శ్రీవిజ్ఞాన వేదిక, జిల్లా సర్వోదయ మండలి అధ్వర్యంలో ఐక్య రాజ్య సమితి దినోత్సవాన్ని నిర్వహించారు. కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, జిల్లా సర్వోదయ మండలి కార్యదర్శి ఇందుకూరి ప్రసాద్ రాజు, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు కే రంగరాజు, పీ సూర్యనారాయణ, అడవి సురేష్ కుమార్ మాట్లాడుతూ 1947లో ఐక్యరాజ్యసమితి సాధారణ అసెంబ్లీ అక్టోబరు 24ను ఐక్యరాజ్యసమితి చార్టర్ వార్షికోత్సవంగా ప్రకటించిందని, ఇది ప్రపంచంలోని ప్రజల లక్ష్యాలను తెలుసుకొనేందుకు, ఐక్యరాజ్య సమితి విజయాలను కొనియాడబడేందుకు వారి మద్దతును కూడగట్టుకొనుటకు ఐక్యరాజ్యసమితి దినోత్సవం ప్రజలకు అంకితమివ్వబడుతున్నదని ఐక్యరాజ్యసమితి సాధారణ అసెంబ్లీ ప్రకటించిందన్నారు. అనంతరం ఐక్య రాజ్య సమితి ప్రపంచ శాంతి నెలకొల్పాలని ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ జే చాన్ భాషా, కొండ్రు శ్రీనివాస్, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

### వాద్వానీ ఫౌండేషన్ తో ఎస్ ఆర్ కె ఆర్ ఎం ఓ యు...



**అక్షరవిజేత,భీమవరం:**

విద్యార్థులకు ఇంటెర్న్షిప్పులకు, ఇన్నోవేషన్స్ నూతన ఆవి ష్కరణ చేసేందుకు ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల వాద్వానీ ఫౌండేషన్ తో ఎంఓయూ కుదుర్చుకుంది. ఇందుకు సంబంధించిన పత్రాలను కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు, వాద్వానీ ఫౌండేషన్ ప్రతినిధి విష్ణు ప్రియ ఎంవోయూ పత్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణం రాజు మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో విద్యార్థులకు ఇన్నోవేషన్ ఇంటెర్న్షిప్లు ఎంతో ప్రాముఖ్యత సంతరించు కున్నాయన్నారు. తమ కళాశాలలో ఉన్న టెక్నాలజీ సెంటర్, ఐడియా ల్యాబ్ విద్యార్థులకు నూతన విస్కరణలకు ఎంతగానో దోహదపడుతున్నాయి అన్నారు. ఈ సందర్భంగా సి ఎస్ డి ఇన్చార్జి హెడ్, ఎంవోయు కోఆర్డినేటర్ డాక్టర్ ఎం సురేష్ బాబు మాట్లా డుతూ సి ఎస్ డి, సి, ఎస్ ఐ టి విభాగాలకు చెందిన రెండవ, మూడో సంవ త్సరాలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులు 14 వారాల ఇగ్నైటెక్స్ ఆన్ ఎంటర్ప్రెనర్షిప్ శిక్షణ పొందుతున్నారు అన్నారు. నలుగురు కళాశాల అధ్యాపకులు కూడా ఉన్నారని పేర్కొన్నారు. టెక్నాలజీ సెంటర్ హెడ్ డాక్టర్ ఎన్ గోపాల్ కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో అటానమస్ కళాశాలలో మొదటిసారిగా వాద్వానీ ఫౌండేషన్ ఎంటర్ప్రెనేర్షిప్, స్టార్ట్ అప్ ప్రమోషన్ కొరకు తమ కళాశాలతో ఎంఓయూ చేసుకుందన్నారు. కార్యక్రమంలో వెట్ సెంటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్ శివ కిషన్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైలంలో హుండీల లెక్కింపు

**అక్షరవిజేత, శ్రీశైలం :**

శ్రీశైల ఆలయానికి గురువారం నిర్వహించిన హుండీల లెక్కింపు ద్వారా రూ.2,58,56,737/- నగదు రాబడిగా లభించింది.ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 28 రోజులు సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 23 వరకు సమర్పించడం జరిగింది.ఈ హుండీలో 379 గ్రాముల, 500 మిల్లీగ్రాముల బంగారం, 8 కేజీల, 030 గ్రాముల వెండి లభించాయి.అదేవిధంగా 1093 యూ.ఏ.ఈ. దిర్హామ్స్, 21 యుఎస్ఏ డాలర్లు. 215 మలేషియా రింగిట్స్, 10 కెనడా డాలర్లు, 20 యుకే పౌండ్స్, మాల్దీవ్స్ రుఫీయాస్, 10- ఈరోస్, విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల 10 2- సింగపూర్ డాలర్లు, 25 మారీటియస్ రూపాయలు మొదలైన లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇంచార్జి కార్యనిర్వహణాధికారి ఇ.చంద్రశేఖరరెడ్డి,యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్.

**అక్షర విజేత అరకులోయ.**
ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని మాజీ మంత్రి అరకులోయ టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం ఓ అతిథి గృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధియే లక్ష్యంగా గత నాలుగు నెలలకు పైగా అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిపై చంద్రబాబుకు ఒక విజన్ ఉందని ఆ విజన్ ను సాధ్యం చేసేందుకు ఆయన రాత్రి పగలు కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం కోసం కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తూ వస్తుందన్నారు. ఈ ప్రభుత్వంలో నూతన పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయడానికి పక్క ప్రణాళిక సిద్ధమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రధానంగా గత ప్రభుత్వములో నిరుద్యోగులకు నిరాశ నిస్పృహాలకు మిగిలాయని ఈ కూటమి ప్రభుత్వములో నిరుద్యోగులకు అందరికీ భవిష్యత్తులో వారి అర్హతను బట్టి మంచి



ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం ప్రజల కోసమే పనిచేస్తుందని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకుని ముందుకు వెళుతుందని ఆయన ఉద్ఘాటించారు. ఇచ్చిన హామీలలో భాగంగా ఈనెల 31 తేదీ నుండి దీపం పథకం ప్రారంభం అవుతుందని ఏడాదికి ప్రతి కుటుంబానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మాపురం ఎంపీటీసీ కిల్లో సాయిరాం, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న దారేల సర్పంచ్ పాండురంగ స్వామి, తెలుగుదేశం పార్టీ మహిళ నాయకులు ఎల్బి కళావతి, వంతల ద్రౌపతి, నూకరత్నం, చట్టు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు విజయేంద్ర ను కలిసిన... మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి...

**అక్షర విజేత** రాయదుర్గం : బిజెపి బై ఎలక్షన్ సందర్భంగా రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు విజయేంద్ర ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి
గంగావతి ఎమ్మెల్యే శ్రీ గాలి జనార్ధన రెడ్డి మాజీ మంత్రి శ్రీ బి.శ్రీరాములు ప్రస్తుత సండూరు నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బంగారు హనుమంతు. మరియు బళ్లారి జిల్లా బిజెపి నాయకులతో పాటు సండూరు ఉప ఎన్నికల కార్యక్రమాలలో రాయదుర్గం మాజీ శాసనసభ్యులు,బిజెపి నాయకులు కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు



## ఐక్యరాజ్యసమితి భారత ప్రతినిధిగా నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసిన బిజెపి జిల్లా కార్యదర్శి రామచంద్ర నాయుడు.

**అక్షర విజేత ప్రతినిధి కర్నూల్**
నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఐక్యరాజ్యసమితి భారత ప్రతినిధిగా ఎంపికవ్వడం గర్వించదగ్గ విషయమని బిజెపి నంద్యాల జిల్లా కార్యదర్శి రామచంద్ర నాయుడు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. 79వ యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ సమావేశాలు అమెరికా దేశం న్యూయార్క్ నగరంలో నవంబర్ నెలలో 18-22 వరకు జరుగనున్నాయి. న్యూయార్క్ లో జరిగే ఐక్యరాజ్యసమితి సమావేశంలో మన భారత దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి అవకాశం కల్పించడం శుభపరిణామమని బిజెపి నంద్యాల జిల్లా కార్యదర్శి రామచంద్ర నాయుడు అన్నారు.ఐక్యరాజ్య సమితి సమావేశాలకు భారతదేశ ప్రతినిధిగా మాట్లాడేందుకు అవకాశం కల్పించిన భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీకి , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి కి , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కి, రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. భారత దేశం, ఆంధ్ర ప్రదేశ్ గర్వించే విధంగా అంతర్జాతీయ వేదిక లపై నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రెడ్డి మాట్లాడటం నంద్యాల జిల్లాకి అరుదైన గౌరవం దక్కిందని రామచంద్ర నాయుడు



విలేకరుల సమావేశంలో తెలిపారు.

## కృష్ణాపురం గాబు ఊర చెరువు గండ్లు పూడ్చివేతకు 8లక్షలు రూపాయలు మంజూరు .... శాసన సభ్యురాలు దివ్య.

**అక్షర విజేత కోటనందూరు.**
తుని నియోజకవర్గంలో ఆగస్టు సెప్టెంబర్ నెలల్లో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న చిన్న తరహా సాగునీటి పథకాలకు మరమ్మత్తు చేయించి పంటలకు సమృద్ధిగా సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే యనమల దివ్య తెలిపారు.ఇందులో భాగంగా తొండంగి మండలం కృష్ణాపురంలో కురిసిన వర్షాలకు గాబుఊర చెరువుకు రెండు మూడు చోట్ల గండ్లు పడ్డాయి.దీంతో సాగులో ఉన్న వరిపంట దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది.తమ సాగునీటి కడగండ్లపై కృష్ణాపురం రైతాంగం ఎమ్మెల్యే యనమల దివ్య దృష్టికి తీసుకెళ్ళారు.రైతుల మొర ఆలకించిన ఎమ్మెల్యే తక్షణమే స్పందించారు.ఎమ్మల్యే ఆదేశాలుమేరకు జలవనరుల శాఖ అధికారులు మరమ్మత్తు పనులకు ప్రతిపాదనలు రూపొందించారు.వీటిని ఆమె కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళడంతో కలెక్టర్ 8లక్షల రూపాయల నిధులను విడుదల చేసారు.ఈనిధులతో త్వరలోనే గండ్లు పూడ్చివేత పనులు ప్రారంభం కానున్నాయి.అడిగిన వెంటనే నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేసిన రైతాంగం తమ సమస్యకు తక్షణ పరిష్కారం చూపించినందుకు ఎమ్మెల్యే యనమల దివ్య కు కృతజ్ఞతలు తెలిపారు



# పల్నాడు జిల్లా పోలీస్...

**అక్షర విజేత పల్నాడు జిల్లా**
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం - 2024 సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు ది.24.10.2024 వ తేదీన పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో మెడికల్ క్యాంపు (వైద్య శిబిరాన్ని) ఏర్పాటు చేయడం జరిగింది.పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు ఐపీఎస్ ఈ మెడికల్ క్యాంప్(వైద్య శిబిరం) ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణ,నేర నియంత్రణ లో భాగంగా పోలీసులు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఉంటారు. దానిని దృష్టిలో పెట్టుకొని ఈ మెడికల్ క్యాంపు (వైద్య శిబిరం) కార్యక్రమాన్ని తలపెట్టడం సంతోషకరమని తెలిపారు. ఈ అవకాశాన్ని పోలీస్ సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. మెడికల్ క్యాంపు (వైద్య శిబిరం) ఏర్పాటు సందర్భంగా పోలీసు సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈరోజు నిర్వహించిన మెడికల్ క్యాంపు నందు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలలో ముఖ్యంగా కంటికి సంబంధించిన, గుండెకు సంబంధించిన మరియు ఎముకలకు సంబంధించిన వైద్య పరీక్షలు జరుపుతూ న్నట్లు తెలిపారు. ఈ మెడికల్ క్యాంపు వైద్య శిబిరానికి సంబంధించి మ్యాక్స్ విజన్ డాక్టర్ చెంచి రెడ్డి , రాఘవేంద్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ అనిరుద్ ఫణి భార్గవ్ తో మరియు దత్త సాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ కృష్ణ కాంత్, పి.మహేష్ తో ముఖ్యంగా పోలీసు సిబ్బంది యొక్క వైద్యమునకు సంబంధించి చర్చించడం జరిగింది. పైన తెలిపిన హాస్పిటల్స్ కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఎక్కడెక్కడ ఉన్నాయో అక్కడ దగ్గర్లో ఉన్న పోలీస్ సిబ్బంది హాస్పిటల్స్ కు వెళ్లి అక్కడ వైద్య పరీక్షలు చేయించుకునే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఇఖ్యంగా పోలీసు శాఖలో పల్నాడు జిల్లా నందు 50 సంవత్సరాలు దాటిన పోలీసు సిబ్బందికి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని గుండెకు సంబంధించిన అన్ని వైద్య పరీక్షలు నిర్వహించడానికి మరియు ఉమెన్ సిబ్బందికి క్యాన్సర్ సంబంధిత పరీక్షలు స్త్రీ వైద్య నిపుణులతో చేయించుకొనే విధంగా ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమం ఈ ఒక్క రోజుతో కాకుండా జిల్లాలోని పోలీసు సిబ్బందికి జిల్లా పోలీసు ఆఫీసు నందు పనిచేస్తున్న హెూంగార్డ్స్ కు, పోలీసు అధికారులకు, సిబ్బంది కి ఈ వైద్య పరీక్షలు పూర్తి అయ్యేంతవరకు వీటిని కొనసాగించాలని నిర్ణయించుకున్నట్లు ఎస్పీ తెలిపారు. పైన తెలిపిన వైద్య పరీక్షలకు సంబంధించి ఏమైనా ఆరోగ్యపరమైన సమస్యలు ఉత్పన్నమైతే వాటికి సంబంధించి ఏ ఏ హాస్పిటల్ వారిని సంప్రదించాలి ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనేది వైద్య పరీక్షల రిపోర్టులు వచ్చిన తర్వాత దానిని బేస్ చేసుకుని నిర్ణయం తీసుకుంటామని శ్రీ ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ కంచి శ్రీనివాస రావు తో పాటు జిల్లా అదనపు ఎస్పీ జె. వి. సంతోష్(పరిపాలన ) ,ఏఆర్ డిఎస్పీ జి.మహాత్మా గాంధీ ,వెల్ఫేర్ ఆర్ ఐ. యల్.గోపినాథ్ , ఎ ఎన్ ఎస్ ఆర్ ఐ.యువరాజ్ , ఎం టి.ఆర్ ఐ కృష్ణ,అడ్మిన్ ఆర్ ఐ యం.రాజా , ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ధన్యవాదాలు ఎమ్మెల్యే సర్అలాగె రెండవ సాపు కూడా?



**అక్షర విజేత గోపాలపట్నం::**
గ్రేటర్ విశాఖ 89 వ వార్డు కొత్తపాలెం అండర్ పాస్ వె వద్ద రెండు మద్యం షాపులు ప్రారంభించడం తొ ఈప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు,అలాగె ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది,దీన్ని ద్రుష్టి లొ పెట్టుకుని ఆషాపులను ఊరికి దూరంగా తరలిస్తె బాగుంటుందని ఊరి జనం అభిప్రాయం వ్యక్తం చేశారు,జనం గోడు ఈ ప్రాంత ప్రజా ప్రతినిది విన్నారొ ఏమో గాని గుడి కి ఎదురుగా ఉన్న షాపు ను తొలగించారు,మరి గుడికి ప్రక్కనున్న షాపు ను తొలగించరా,దీని వల్ల ట్రాఫిక్ కు అంతరాయం కలిగదా,దీనివల్ల వచ్చే పోయె పాదచారులకూ,వాహనచోదకులకూ అంతరాయం కలగదా, ఎమ్మెల్యే కు ఒక షాపు వారు అసమదీయులూ-మరొ షాపు వారు తసమదీయులా అసలు ఈ ప్రాంతంలో మద్యం షాపులను దూరంగా తరలించండి మహాప్రభో అని మత్తు కుంటుంటె ఒకషాపును తరలించడం మరో షాపు కు కొమ్ము కాయడం ఎంతవరకూ న్యాయం అని జనం ప్రశ్నిస్తున్నారు,సాయంత్రం అయితె కాలెజీనుంచి వచ్చె ఆడ పిల్లలు,ఉద్యోగాలు చేసుకునె మహిళలు ఇల్లకు ఇదె రోడ్డు మీదుగా పోవాలంటె భయపడు తున్నారు,అయినా జనావాసాల మద్య మద్యం సాపు లేంటండీ బాబూ అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎమ్మెల్యే గారు మా మొర ఆలకించి రెండవ సాపును ఆ ప్రాంతం నుండి తరలిస్తె మాకు మేలు చేసిన వారవుతారని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు, నియోజకవర్గంలో ప్రజలకు ఉపయోగపడే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే ఈవిషయం లొ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

### శ్రీ సాయిబాబా నవరాత్రులు సందర్భంగా మహా అన్న ప్రసాద వితరణ....

**అక్షర విజేత కోటనందూరు.**
కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం కోటనందూరు గ్రామంలో రాజుల వీధిలో ఉన్న శ్రీకృష్ణుడు ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం లో నవరాత్రి మహెూత్సవములు ఘనముగా జరిగినవి. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ గాడి రాజబాబు, మాజీ ఎంపీపీ దంతులూరి చిరంజీవి రాజు, సీనియర్ నాయకులు పెంటకోట భాస్కర సత్యనారాయణ, ప్రముఖ వ్యాపారవేత్త వెలగా వెంకట కృష్ణారావు పలువురు ప్రముఖులు విచ్చేశారు. సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ ఆలయంలో పూర్వం నుండి వినాయకుడిని ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తున్నామని, తదనంతరం శ్రీకృష్ణుడు ఆలయం, సాయిబాబా ఆలయం నిర్మించామని అప్పటినుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రతి గురువారము పేదలకు అన్నదానం, శ్రీకృష్ణాష్టమి వేడుకలు తో పాటు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ చైర్మన్ చందక శ్రీను, పంపనబోయిన శివన్నారాయణ, చింతకాయల రవి, అంకారెడ్డి వెంకటేష్, పంపనబోయిన నాగేశ్వరరావు, పంపనబోయిన రమణ, మామిడి అప్పారావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



### బడి తర్వాత విద్యాబోధన కార్యక్రమాన్ని ప్రారంభించిన కాశీ విశ్వనాథం

**అక్షర విజేత, దేవరపల్లి**
దేవరపల్లి మండలం యర్నగూడెం జడ్పీ హైస్కూల్ నందు ప్రముఖ సేవా సంస్థలైన ఇరకాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మరియు పార్డ్ ఇండియా సంయుక్త నిర్వహణలో విద్యార్థులకు ఉచిత బడితదుపరి విద్యా భోధన కార్యక్రమాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీకాకోళపు కాశీ విశ్వనాథం ప్రారంభించారు
ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఊబా చంద్రరావు మాట్లాడుతూ విద్యాభివృద్ధి దిశగా పార్డ్ ఇండియా సంస్థ దశాబ్దకాలం పైగా పలు ప్రభుత్వ స్కూళ్ళలో చదివే విద్యార్థుల కోసం చేపడుతున్న బడి తర్వాత విద్యాభోదన కార్యక్రమం విద్యార్థుల ఎదుగుదలకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారుదవిద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు,తదితర స్టేషనరీ వస్తువులను కాశీ విశ్వనాథం విద్యార్థులకు అందించారుపార్డ్ ఇండియా కార్యవర్గ సభ్యులు దేవరాజు అచ్యుతరావు సోమశెట్టి వెంకట్రావు విద్యాకమిటీ చైర్మన్ బొంతా సోమరాజు సత్యనారాయణ నాగరాజు బాబురావు నాగమణి జి.నాగమణి హేమ కుమార్ తదితరులు పాల్గొన్నారు



### గుండాల క్షేత్రాన్ని సందర్శించిన మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన

**అక్షర విజేత ప్రతినిధి కర్నూల్,**
మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి డోన్ మండలంలోని గుండాల గ్రామం నందు నూతనంగా నిర్మిస్తున్నటువంటి లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం గుండాల గ్రామ ప్రజలతో మాట్లాడగా దేవాలయ పనులు గత నాలుగు నెలల నుంచి నిలిపివేశారని అధికారులతో మాట్లాడి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయించాలని బుగ్గన రాజేంద్రనాథ్ని కోరడం జరిగింది. కాంట్రాక్టర్ తో అధికారులతో మాట్లాడి త్వరగా ఆలయ నిర్మాణం పూర్తి చేయిస్తానని గ్రామ ప్రజలకు బుగ్గన హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, జడ్పిటిసి రాజకుమార్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామచంద్రుడు, నంద్యాల జిల్లా బీసీ అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్,తిరుమల్ రెడ్డి, బంగారు జయచంద్ర, పట్టణ యూత్ అధ్యక్షుడు ఆర్ ఈ రాజవర్ధన్, పట్టణ అధ్యక్షుడు కురుకుంద హరి, సర్పంచులు,ఎంపీటీసీలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పాల్గొనడం జరిగింది.

# శ్రీ దత్త సాయి సన్నిధిలో పోలీస్ అమరవీరులకు నివాళి,వారి పేరు మీద పేదలకు,భక్తులకు అన్న సమర్పణ కార్యక్రమం

**అక్షర విజేత చిలకలూరిపేట**

చిలకలూరిపేట సుబ్బయ్య తోట శ్రీ దత్త సాయి అన్నదాన సమాజం మరియు జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో వేంచేసి ఉన్న శ్రీ దత్త సాయి సన్నిధిలో ఈరోజు గురువారం పురస్కరించుకొని ప్రత్యేక అభిషేక పూజా కార్యక్రమాలు జరిగి ఉన్నాయి అనంతరం పోలీస్ అమరవీరుల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఈరోజు దత్త సాయి సన్నిధిలో అమరులైన పోలీసుల కు నివాళు లర్పించారు అనంతరం వారి కుటుంబాలన్నీ క్షేమంగా ఉండటానికి దత్త సాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజీ మాట్లాడుతూ దేశం బయట సైనికులు దేశానికి రక్షణ కోటగా ఉంటే సమాజంలో ఉన్న మనుషులకు పోలీసులు సహజ రక్షణ కోటలాగా నిలబడి సమాజంలో నేరాలు హత్యలు, కుట్రలు జరగకుండా కాపాడుతూ ఉన్నారు పోలీస్ డిపార్ట్మెంట్కే వారిని తెచ్చిన ఉమేష్ చంద్ర ఐపీఎస్ లాంటి మహానుభావులు స్ఫూర్తి తీసుకొని ఈరోజు యువత ఎంతోమంది పోలీస్ డిపార్ట్మెంట్లో చేరి రక్షణ కల్పిస్తున్నారు ఎంతోమంది నక్సలైట్ల వల్ల, మాఫియా దాడులలో ఎంతోమంది పోలీసులు అమరులు



అయ్యారు వారందరికీ కూడా దత్తసాయి సన్నిధి జయ జయ సాయి తరపున నివాళులర్పిస్తూ ఉన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు కొత్తూరు హనుమంతరావు అయినవోలు హనుమంతరావు శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పిఈటి అమర్తలూరు శీను, సిద్దుసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## పజారక్షణలో రక్త సంబంధీకు లకన్నా ముందుగా స్పందిం చేది రక్షక భటులే .. సిఐ నాగరాజు...

**అక్షరవిజేత,భీమవరం :**

ప్రజా రక్షణలో రక్త సంబంధీ కులకన్నా ముందుగా స్పందిం చేది రక్షక భటులని, ఒంటిపై ఖాకీ చొక్కా యిచ్చిన సాహ సం, ప్రతిరోజూ ప్రమాదాలతో సాహసం పోలీసుల నిత్య కృత్యమని భీమవరం వన్ టౌన్ సిఐ నాగరాజు అన్నారు. భీమవరం కేజీఆర్ఎల్ ఫార్మసీ కళాశాలలో శ్రీవిజ్ఞానవేదిక, పోలీసు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. సిఐ నాగరాజు మాట్లాడుతూ పోలీసులు చైనా యుద్ధంలో వీరోచిత పోరాటం చేసి అశువులు బాసి అమరులైన పోలీసులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఫార్మసీ కళాశాల డైరెక్టర్ డా కే నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డా కే రాఘవ మాట్లాడుతూ నిత్యం ప్రజా రక్షణే లక్ష్యంగా ఉండేది పోలీసులేనని, పోలీసు వ్యవస్థలో మన కళాశాల ఫార్మసీ విద్యార్థిని ఆరవ మానస అసిస్టెంట్ సబ్ ఇన్ స్పెక్టర్ గా ఉద్యోగం పొందారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులకు పోలీసు వ్యవస్థ విధి విధానాలపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను



నిర్వహించామని, అనంతరం రెస్ట్ హౌస్ రోడ్డు మీదుగా అవగాహన ర్యాలీ చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత నాట్య కళాకారుణిలకు రూ 40 వేలు బహుకరణ

**అక్షరవిజేత,భీమవరం :**

బాల్యం నుంచి ఏదోక కళలో రాణిస్తే కీర్తి ప్రతిష్ఠలతో భవిష్య త్ సాగుతుందని, కళలకు క్రీడలకు అంతా ప్రాధాన్యత ఉందని, అంతర్జాతీయ నృత్య సంగీత సమ్మేళనంలో ప్రథమ స్థానం సాధించిన కళాకారులు మన భీమవరానికే గర్వకారణమని భీమవరం త్యాగరాజ మ్యూజిక్ అకాడమీ అధ్యక్షులు ఉద్దరాజు కాశీ విశ్వనాథరాజు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఇటీవలే హైదారాబాద్ లో జరిగిన అంతర్జాతీయ సంగీత నృత్య కళాకారులు సమ్మేళనంలో ప్రథమ స్థానం సాధించిన కళాకారులను అభినందించి రూ 40 వేలు బహుకరణ అందించే కార్యక్రమాన్ని త్యాగరాజ భవనంలో నిర్వహించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఇటీవలే జరిగిన అంతర్జాతీయ సంగీత నృత్య కళాకారులు సమ్మేళనంలో ఎపి నుంచి నాట్య కళాకారిణి కడలి భానుశ్రీ నేతృత్వంలో 6 మంది ప్రథమ స్థానం సాధించారని, వారిని పలు కళా సంస్థలు, ధార్మిక సంస్థలతో సత్కరించి, ఉద్దరాజు ఫౌండేషన్ రూ 10 వేలు, గన్నాబత్తుల శ్రీనివాస్ రూ 10 వేలు, డా గంధం విశ్వేశ్వరరావు రూ 10 వేలు, త్యాగరాజ



మ్యూజిక్ అకాడమీ రూ 10 వేలు బహుమతిగా అందించారని తెలిపారు. కార్యక్రమంలో మ్యూజిక్ అకాడమీ సభ్యులు కారుమూరి నరసింహ మూర్తి, కనుమూరి సత్యనారాయణ రాజు, గన్నాబత్తుల శ్రీనివాస్, గంధం విశ్వేశ్వరరావు, మంతెన రామచంద్ర రాజు, చెరుకువాడ వెంకట్రామయ్య, కార్మూరి చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాస్కెట్ బాల్ ల లో రాష్ట్ర స్థాయి క్రీడకు ఎంపికైన వేద విద్యార్థి

**అక్షర విజేత చిలకలూరిపేట**

స్థానిక చిలకలూరిపేట వేద స్కూల్ విద్యార్థి కె ప్రభాకర్ తొమ్మిదవ తరగతి ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన అండర్ ,17 ,విభాగాలలో బాలుర , బాస్కెట్ బాల్ పాల్గొని రాష్ట్రస్థాయికు ఎంపికైనాడు అండర్ 17విభాగంలో బాస్కెట్ బాల్ పోటీలలో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ పెర్సీ స్వరూప విద్యార్థులను ఉద్దేశించి క్రీడలు మానసిక ఉల్లాసాన్ని మరియు ప్రతిభ సంపత్తిని కలిగిస్తుందని పోటీ తత్వాన్ని పెంచుతుందని తెలియజేశారు .అలాగే పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సత్య దీప్తి విద్యార్థుల ఉద్దేశించి విద్య తో పాటు క్రీడలలో రాణిస్తున్న విద్యార్థులను అభినందిస్తూ, క్రీడాశక్తి అనేది పుట్టుకతోనే ఒక కల, వాటిలో రాణించడం అనేది విద్యార్థుల యొక్క ఆసక్తి, తల్లిదండ్రుల ప్రోత్సాహము ఉపాధ్యాయుల తోడ్పాటు సమిష్టి కృషి వల్లే సాధ్యమవుతుంది. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు అందరినీ వారి తల్లిదండ్రులను అభినందించారు. పాఠశాల ఇంచార్జ్ కె శ్రీలక్ష్మి మరియు పాఠశాల ఆపరేషన్ హెడ్ జోసెఫ్ విద్యార్థులను ఉద్దేశించి క్రీడలు మానసిక



ఒత్తిడిని తగ్గిస్తాయని వారి భావిజీవితాన్ని ఉద్ధరిస్తుందని తద్వారా మంచి అభ్యున్నతిని పొందుతారని తెలిపారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జికె . శ్రీలక్ష్మి, పాఠశాల ఆపరేషన్ హెడ్ జోసఫ్ , ఇన్చార్జి టీనా తదితర ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి

**అక్షర విజేత డి హిరేహల్**

అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా డి హిరేహల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు హెచ్ఎం ఆధ్వర్యంలో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై ఎస్సై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తన సిబ్బందితో కలిసి సైబర్ క్రైమ్ పై అరికట్టడం ఎలా యువత ప్రాధన్నతపై వ్యాసరచన అంశాలపై పోటీలు నిర్వహించిఅవగాహన కల్పించారు. ప్రస్తుత కాలంలో ఆన్లైన్ గేమ్లపై ఉచ్చులోపడి తెలియని లింకులపై ఓపెన్ చేసి అమాయకంగా బలి అవుతున్నారంటూ ఎస్సై విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఎటువంటి ఆన్లైన్ ఫోన్ కాల్ ద్వారా గాని అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్ కాల్ ద్వారా వచ్చిన విషయాలను గమనించి అటువంటి విషయాలపై శ్రద్ధ వహించుకోకుండా మీరు కాకుండా మీ తోటి మిత్రులకు తెలిపి అవగాహన కల్పించవలసిందిగా ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రామన్నపాలెం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ.

**అక్షర విజేత, దేవరపల్లి.**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం రామన్నపాలెం గ్రామంలో గురువారం నాడు పలు అభివృద్ధి కార్యక్రమాలకు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు భూమి పూజ చేశారు. గ్రామంలో డ్రైనేజీలు, సిమెంట్ రోడ్లు నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా వీటిని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు కనీస వసతులు కల్పించడమే ఎన్డీఏ కూటమి లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనిల్, గని మని హరికృష్ణ, గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు, రామన్నపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు పరిమి కృష్ణ, తదితర ఎన్డీఏ కూటమి నాయకులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, సచివాలయ ఉద్యోగులు, మండల ఇంజనీరింగ్ అధికారి బి వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## ఆదికేశవులు హత్య కేసులో ఏ8 ముద్దాయి అరెస్ట్....

**అక్షర విజేత రాయదుర్గం**

రాయదుర్గం :కొత్తపల్లి ఆదికేశవులు హత్య కేసులో8 ముద్దాయి అరెస్ట్జూలై 7వ తేదీ అర్థ రాత్రి సుమారు 8.00 గంటల సమయంలో మధ్య రాయదుర్గం మండలం, మెచ్చిరి గ్రామం నుండి కర్ణాటక రాష్ట్రం, నాగసముద్రం గ్రామానికి పోవు రోడ్డులో మెచ్చిరి పొలిమేర వద్ద వున్న గురికారికుంట వద్ద మెచ్చిరి గ్రామానికి చెందిన కొత్తపల్లి ఆదికేశవులు, వయస్సు 51 సంలు, కొత్తపల్లి కస్తూరప్ప అను అతను నాగసముద్రం నుండి మెచ్చిరి గ్రామానికి తన 6411 నంబర్ గల మోటార్ సైకిల్ లో వస్తుండగా మెచ్చిరి గ్రామ పొలిమేర గురికారికుంట వద్ద అతనిని పదునైన ఆయుధములతో నరికి హత్య చేయడం జరిగింది. అన్నారు మృతుడు ఆదికేశవులు భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు 148/2024 ఖ/ం 103(1) 3(5) గా కేసు నమోదు రాయదుర్గం ఇన్స్పెక్టర్ కేసు దర్యాప్తు ప్రారంభించి సాక్ష్యాధారములను సేకరించి మృతుడు హత్యకు కుట్ర పన్ని హత్య చేసిన 8 ముద్దాయిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి కొడవలిని స్వాదీనం చేసుకొని గురువారం రిమాండ్ నిమిత్తం జె ఎఫ్ సి ఎం. రాయదుర్గం కోర్టు నందు హాజరు పరిచానన్నాము అన్నారు ముద్దాయి అరెస్ట్ (వివరాలు) 1) కాపు చెన్నా రెడ్డి, నరసింహప్ప, మెచ్చిరి గ్రామం, రాయదుర్గం మండలం హత్య చేయుటకు గల కారణాలు:- మెచ్చిరి గ్రామంలో మృతుడు ఆదికేశవులుకు మరియు కాపు చంద్రశేఖర్ రెడ్డి వర్గీయులకు మధ్య కొన్ని సంవత్సరాల నుండి రాజకీయ విభేదాలు కలవు. ఇప్పటికీ సుమారు ఒకటిన్నర సంవత్సరం క్రిందట మెచ్చిరి గ్రామంలో వారి మధ్య గడ్డి వాము దొడ్డి విషయంలో గొడవలు జరగగా ఇరు వర్గాల వారిపై పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేసినారు. సదరు కేసు విషయంలో ఇరువర్గాల వారు జైలుకు పోయినారు. వారిలో కొత్తపల్లి ఆదికేశవులు కూడా ముద్దాయిగా వున్నారు. మెచ్చిరి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంకు అర్చకులుగా పూజారి హనుమంతరాయుడు, పూజారి సత్యనారాయణ పనిచేసే వారు దేవాలయ భూములను తమ పేరుతో గ్రామస్తులకు తెలియకుండా రికార్డులు చేయించుకున్నారని, అందుకు గ్రామ సర్పంచ్ ఉలెమ్మ కొడుకు చంద్రశేఖర్ రెడ్డి తన అనుచరులతో కలిసి అర్చకులను గుడిలోనికి పూజలు నిర్వహించుటకు అనుమతించలేదు. అయితే ఇటీవల రాష్ట్రంలో ప్రభుత్వం మారినందున గ్రామంలో తెలుగుదేశం పార్టీ తరుపున నాయకుడుగా గొల్ల కొత్తపల్లి ఆదికేశవులు ఉన్నందున గుడి అర్చకులు సహాయం చేయమని ఆదికేశవులను అడగగా వారికి సపోర్టు చేసి గ్రామస్తులతో మాట్లాడి 06.07.2024 వ తేదినాడు పూజారులు ఆలయంలో సుమారు మూడు సంవత్సరాల తర్వాత మళ్ళీ వారిచే పూజలు చేయించినాడు. కొత్తపల్లి ఆదికేశవులు గ్రామంలో నాయకుడిగా ఎదగడం ఓర్వలేక, పాత గొడవలు మనస్సులో పెట్టుకొని ప్రతీకారంతో ముద్దాయిలు అందరూ పథకం ప్రకారం కుట్ర పన్ని 09.07.2024 వ తేదిన రాత్రి దారిలో కాపు కాచి పదునైన ఆయుధములతో దాడి చేసి తీవ్ర రక్తగాయాలు కలగజేసి హత్య చేశారు.

## విద్యార్థులకు సైబర్ క్రైమ్. పై అవగాహన... ఎస్ఐ గురు ప్రసాద్...



**అక్షర విజేత రాయదుర్గం**

రాయదుర్గం : హీరేహల్ మండల కేంద్రంలోని పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సందర్భంగా. విద్యార్థులకు సైబర్ మోసాలు మత్తుపదార్థాల వినియోగం వాడకంపై అవగాహన సమావేశం నిర్వహించారు. గురువారం జడ్పీహెచ్ పాఠశాలలో ఎస్సై గురు ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీ పరీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ. సైబర్ క్రైమ్ మోసాలు. విద్యార్థులు తమ భవిష్యత్తు విద్య భవిష్యం ద్వారా కాలలను. సాకారం చేసుకోవాలని ద్వారా తల్లిదండ్రుల. ఆకాంక్షలను నెరవేరిస్టు పేరు తెచ్చుకోవాలని మత్తు పదార్థాలు ఫైబర్ మోసాలకు అలవాటు పడి భవిష్యత్తును గ్రహ పాటుగా నాశనం చేసుకోవద్దని ఎస్సై గురు ప్రసాద్ అన్నారు. అలవాటు పడి ఆరోగ్యాన్ని గుల్ల చేసుకోవడంతో పాటు కెరియర్ దెబ్బతింటుందని అన్నారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి పిల్లలను మంచిగా చదువు నేర్పించాలని ఆకాంక్షతో ఉంటారని అన్నారు సెల్ఫోన్ వినియోగిస్తూ ఫైబర్ మోసాలకు గురి కావద్దని తద్వారా ఆర్థిక నష్టాలతో ఇబ్బందులు పడతారని కేవలం చదువుపైనే దృష్టి పెడుతూ అలవాటు ఉన్న మార్చుకొని సుఖమైన జీవితం గడపాలని చదువుపై దృష్టి పెట్టాలని ఎస్సై గురు ప్రసాద్ అవగాహన కల్పించారు. ఈ సమావేశంలోపాఠశాల హెచ్ఎం రామాంజనమ్మ ఉపాధ్యాయులు నాగరాజు సుబ్బారావు రమేష్ హనుమంతప్ప ప్రసన్నలక్ష్మి రామలక్ష్మి భార్గవి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ను ఆర్థిక రాజకీయ రంగాలలో కూడా అమలు చేయాలి

## సుప్రీమ్ కోర్ట్ కు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరు నాగ రాజు మాదిగ ఫిర్యాదు /పిల్

అక్షర విజేత మంగళగిరి...
భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్ 7గురు జడ్జీల రాజ్యాంగ ధర్మాసనం..ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత పై ఆయా రాష్ట్రాలకు పూర్తి స్వేచ్ఛనిస్తూ చారిత్రక, సంచలన తీర్పును వెలువరించిన విషయం అందరికీ విదితమే అని చిలుకూరి నాగరాజు అన్నారు. గురువారం మంగళగిరి పట్టణంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్ లో నాగరాజు మాదిగ మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కేవలం విద్యా, ఉద్యోగ రంగాలకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నది. ఈ నేపథ్యంలో ఎస్సిల్లోని బాగా వెనుకబడిన వర్గాలు అభివృద్ధి చెందాలంటే సదరు తీర్పును ఆర్థిక, రాజకీయ రంగాలలో కూడా అమలు చేయవలసిన ఆవశ్యకత ఉందని సుప్రీమ్ కోర్ట్ కు తెలియదంచేస్తూ. ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరు నాగ రాజు మాదిగ సుప్రీమ్ కోర్ట్ ఫిర్యాదుల విభాగానికి ఈమెయిల్ ఐడి ద్వారా ఫిర్యాదు చేసామని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కథేవరపు కోటేశ్వర రావు మాదిగ, వైఎస్ఆర్సీపీ నాయకులు, ఈపురి ఆదాం, చంద్ర మాదిగ, అట్రాసిటీ నిరోధక చట్టం పరి రక్షణ కమిటీ నాయకులు




పులి దాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు కట్టేపోగు బాబురావు బేతపూడి సాంబయ్య మాదిగ, వేమూరి వందనం మాదిగ, సుద్దపల్లి దాస్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# "గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా రెప రెపలాడాలి"

అక్షర విజేత గన్నవరం:
గన్నవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలంకాంగ్రెస్ పార్టీ ,నిడమనూరు గ్రామంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లు కృష్ణ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి ప్రధాన కార్యదర్శి కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మార్నీడిబాబ్జి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు తనకు పిసిసి ప్రధాన కార్యదర్శిగా కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జిగా బాధ్యతలు అప్పజెప్పినందుకు పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టి తొలిసారి గన్నవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలం నిడమనూరు,విచ్చేశారు .కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు కావస్తున్న ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. సూపర్ సిక్స్ అని చెప్పి డూపర్ సిక్స్ చేశారన్నారు బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరించాల్సిన వైసిపి కూడా గాఢ నిద్రలో ఉందని ఎద్దేవా చేశారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్రను కాంగ్రెస్ పార్టీ పోషిస్తుందని చెప్పారు.ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కోరారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలను పర్యటించిన తర్వాత



కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా ఒక ప్రణాళికను రూపొందించి పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి కి త్వరలోనే అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లు కృష్ణ పిసిసి ప్రధాన కార్యదర్శి మొవ్వ మోహన్ రావు మచిలీపట్నం మైనారిటీ అధ్యక్షులు షేక్ చాన్ భాసా విజయవాడ రూరల్ మండల అధ్యక్షులు రౌతు రాంబాబు,మహిళా అధ్యక్షురాలు జాన్సీ గారు, పి.సుదీర్ సాయి.యుత్ కాంగ్రెస్ నాయకులు.కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే ఎన్డీఏ కూటమి లక్ష్యం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

## లక్ష 25 వేల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

అక్షర విజేత, దేవరపల్లి
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం గోపాలపురం మండలం లో కరగపాడు పంచాయతీ లో బుచ్చియపాలెం గ్రామానికి చెందిన వాసుబోయిన కృష్ణ తండ్రి సత్యనారాయణకి కిడ్నీ సమస్య తో బాధపడుతున్నారు వారి హాస్పిటల్ వైద్య ఖర్చుల నిమిత్తం 1,25,000/- సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి వచ్చిన చెక్కును గురువారం నల్లజర్ల పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు చేతులు మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కరగపాడు తెలుగుదేశంపార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కుచ్చు వెంకటేశ్వరావు , బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కౌలు రైతు కన్వీనర్ ఆకుల సుబ్రహ్మణ్యం, తెలుగుదేశంపార్టీ గ్రామ వైస్ ప్రెసిడెంట్ వాసుబోయిన వినాయకుడు కండెల్లి నవీన్ కుచ్చు నరేష్ పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ సీతా రామచంద్రస్వామి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమము.....

రామసముద్రం,అక్టోబర్ 24 అక్షర విజేత.ం
అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం, పెద్దకురప్పలి గ్రామ పంచాయతీ, తప్పసానిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో 23వ తేది బుధవారం నుండి 25వ తేది శుక్రవారం వరకు శ్రీ సీతారామచంద్రస్వామి, లక్ష్మణస్వామి, శ్రీ ఆంజనేయస్వామి వారి యొక్క విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవ కార్యక్రమములు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ, పుణ్యహావాచనం,కలశారాధన, మహా కుంభారాధన,అగ్ని ప్రతిష్ట, మూర్తి హెూమం,గణపతి నవగ్రహ హెూమం,గోపుర దేవతా హెూమం, ధాన్యాదివాసం, మధ్యాహ్నం 12 గంటలకు మహా మంగళహారతి మరియు శుక్రవారం ఉదయం 8 గంటలకు కుంబోప కుంభారాధన, నేత్రోన్మిలన హెూమం,ప్రాణాది దశ వాయున్యాస హెూమం,ప్రాణ ప్రతిష్ట హెూమం,ఉదయం 10 గంటలకు మహా పూర్ణాహుతి, ప్రాణ ప్రతిష్ట, పంచామృతాభిషేకం, అలంకారం, మధ్యాహ్నం 12 గంటలకు మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం జరుగును.కావున భక్తాదులందరూ విచ్చేసి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కృపకు పాత్రులు కావాలని



తప్పసానిపల్లె,నారేపల్లె గ్రామ పెద్దలు గ్రామస్థులు కోరుతున్నారు.ఆలయం స్థల దాతలు విగ్రహాలు వితరణ రెడ్డి వారి బాబారెడ్డి, రెడ్డి వారి కాంతమ్మ వారి జ్ఞాపకార్థంగా వీరి కుమారులు రెడ్డి వారి భరత్ రెడ్డి,అరవింద్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి మరియు తప్పసాని పల్లె,నారేపల్లె గ్రామస్థులు భక్తులు వితరణ చేశారు.

## మట్లవారిపల్లిలో వైభవంగా సీతారాముల కళ్యాణం కిక్కరించిపోయిన రాములవారి ఆలయ ప్రాంగణం

# భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం

### గ్రామపురవీధులలో సీతారాముల వారు ఊరేగింపు

రామసముద్రం.అక్టోబర్ 24 అక్షర విజేత.
రామసముద్రం మండల కేంద్రంలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ మట్లవారిపల్లె గ్రామంలో వెలసి ఉన్న రామాలయంలో ఉదయం స్వామివారి ఆలయ శుద్ధి పలురకాల పుష్పలతో స్వామివారిని అలంకరణ చేసి అభిషేకాలు,పూజలు,కైంకర్యములు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.రాత్రి అర్చకులు లోకనాథంస్వామి మల్లిఖార్జున స్వామి మణికంఠ స్వామి భాస్కర్ రెడ్డి వారిచే శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం కనులు పండువగా జరిపించడం జరిగింది.కళ్యాణోత్సవం తిలకించడానికి మండల నల్లమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణోత్సవం తిలకించారు.భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది.గ్రామ పెద్దలు గ్రామ స్థులుచే భక్తులకు అన్న దానం కార్యక్రమం నిర్వహించారు.శ్రీ సీతారాముల స్వామి వారిని పుష్పల్లకిని విద్యుత్ దీపాలంకరణ చేసి బళ్లారి డ్రమ్స్ చెక్కభజనలతో బాన సంచా వేడుకలతో, స్వామివారిని పుష్పల్లకి ముందు రామ కీర్తనలతో పురవీధుల్లో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్థులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్వామి వారి ఊరేగింపును జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలోని డిజిటల్ అసిస్టెంట్లు జిల్లా పంచాయతీ అధికారి

## బాలకృష్ణ రెడ్డి కి వినతి.



రామసముద్రం.అక్టోబర్ 24 అక్షర విజేత.
పంచాయితీ కార్యదర్శి గ్రేడ్ 6 డిజిటల్ అసిస్టెంట్లు అసోసియేషన్ ద్వారా జిల్లా పంచాయితీ అధికారి పి బాలకృష్ణ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.తదుపరి ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 6 డిజిటల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ ద్వారా వారి సమస్యలను విన్నవించుకున్నారు. 1. జిల్లా లోని పంచాయితీ కార్యదర్శి గ్రేడ్ 6 డిజిటల్ అసిస్టెంట్ల అందరి సీనియారిటీ జాబితా తయారు చేసి విడుదల చేయమని కోరడమైనది. 2. ఆధార్ సెంటర్ ఉన్న డిజిటల్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. 3. బి ఎల్ ఓ విధులు నుండి డిజిటల్ అసిస్టెంట్లకు మినహాయింపు ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది.ఇందుకు జిల్లా పంచాయితీ అధికారి సానుకూలంగా స్పందించి మీ విజ్ఞప్తి మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో లో అన్నమయ్య జిల్లా డిజిటల్ అసిస్టెంట్లు రామసముద్రం మండలంలోని డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

### ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

### 32 లక్షల 83 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

అక్షర విజేత, దేవరపల్లి
ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. గోపాలపురం నియోజకవర్గం వ్యాప్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి కింద 18 మంది లబ్ధిదారులకు 32 లక్షల 83 వేల 341 రూపాయల చెక్కులను నల్లజర్ల పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దిపాటి. వెంకటరాజు లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గర్లంక అప్పారావు మృతి

అక్షరవిజేత,పాయకరావుపేట.
మండలంలోని అరట్లకోట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గర్లంక అప్పారావు (94) బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు మృతి చెందారు. ఇటీవల అనారోగ్యానికి గురైన అప్పారావును కుటుంబ సభ్యులు పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించారు. అయినప్పటికీ పరిస్థితి విషమించడంతో బుధవారం మరణించారు. గర్లంక అప్పారావు సెప్టెంబరు 16 1930 లో జన్మించారు. యుక్త వయస్సు నుంచీ కాంగ్రెస్ పార్టీలోనే పనిచేశారు. అప్పారావు మృతి పట్ల వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ం

## కూటమి ప్రభుత్వంలో విద్యావ్యవస్థను నిర్వీర్యం.

అక్టోబర్ 24 అక్షర విజేత.
తల్లికి వందనం (అమ్మఒడి) పథకాన్ని ఎప్పుడు ఇస్తారు...ఫీజు రీయంబర్స్ మెంట్ పై నోరు మెదపడం లేదు...పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు:..వైఎస్ఆర్ సిపి మదనపల్లె నియోజకవర్గ ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్..మదనపల్లి. .వైసీపీ ప్రభుత్వంలో విప్లవాత్మక మార్పులతో కలకళలాడిన సర్కారు బడులు నేడు కూటమి ప్రభుత్వ పాలనలో మసక బారుతున్నాయని మదనపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నిసార్ అహ్మద్ ఆగ్రహం చెందారు. గురువారం ఆయన కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తూ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.జగన్ పాలనలో నాడు-నేడు, ఇంగ్లీష్ మీడియం, ఐబీవైపు అడుగులు, సబ్జెక్టు టీచర్ల కాన్సెప్ట్, తరగతి గదుల్లో 6వ తరగతి నుంచి ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానల్స్, 8వ తరగతి వచ్చే సరికే ట్యాబుల పంపిణీ, విద్యాకానుక, రోజుకో మెనూ తో గోరుముద్ద ఇలా పేద పిల్లల తలరాతలను మార్చే చదువులను అందించడానికి ఎన్నో కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారన్నారు. నాడు నేడుతో కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచడం జరిగిందని,డిజిటల్ క్లాస్ రూమ్స్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే కూటమి పాలనలో ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ అధ్వాన్నంగామారుతోందన్నారు. జగన్ హయాంలోని విద్యా పథకాలను ఒకొక్కటిగా రద్దు చేస్తూ వస్తున్నారన్నారు. పలుచోట్ల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపడం మానేస్తున్నారని, ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. జగన్ పాలనలో ప్రయివేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోకి ప్రవేశాలు అధికంగా జరిగాయని ఆయన గుర్తు చేశారు. మధ్యాహ్న భోజనంలో రుచి, శుచీ మాయమవుతోందన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు తూతూమంత్రం గా ఉండడం తో బోధన అస్తవ్యస్తమైందన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు అరకొర నిధులును మాత్రమే ఈ ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు.విద్యా పథకాలు అందకపోవడంపై విద్యార్థుల్లో ఆందోళన... పిల్లలు, తల్లులను పచ్చిగా కూటమి ప్రభుత్వం మోసం చేస్తోందని, అది తల్లికి వందనం కాదని పిల్లలు, తల్లులకు పంగనామం అన్నట్లుగా వ్యవహరిస్తోందని ఆయన దుయ్యబట్టారు. ప్రజలందరినీ వంచనకు గురి చేస్తోందన్నారు. నీకు పదిహేను, నీకు పదిహేను, నీకు పదిహేను .. ఇంట్లో ఒక్కో పిల్లాడిని చూపిస్తూ.. కూటమి ప్రభుత్వం రాగానే.. ఇలా అందరికీ రూ.15 వేలు చొప్పున ఎందరు పిల్లలు ఉంటే అంత మందికి కలిపి ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించి ఇప్పటి వరకూ ఇవ్వకపోవడం ఏంటని ఆయన ప్రశించారు. పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలను కూటమి ప్రభుత్వం త్వరగా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.కళాశాల ఫీజు,హాస్టల్, మెస్ ఫీజులు చెల్లించలేక విద్యార్థులు సతమతమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఫీజులు కట్టాలని ఇప్పటికే కొన్ని కళాశాలలు విద్యార్థులను వేధిస్తున్నాయన్నారు. అదే ముఖ్యమంత్రిగా జగన్ ఉండి ఉంటే సక్రమంగా అమ్మఒడి అందేదని, క్వార్టర్ ముగియ గానే ఫీజు రీయంబర్స్ మెంట్ ,వసతి దీవెన, విద్యాదీవెన లకు డబ్బులును నేరుగా తల్లుల ఖాతాల్లో వేసేవారని అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు బాహాటంగానే చెప్పుకుంటున్నారన్నారు.విద్యార్థుల సంక్షేమం కోసం జగన్ పాలనలో... విద్యార్థుల సంక్షేమం కోసం జగన్ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా పలు పథకాల లబ్ది ని ఆయన వివరించారు.గనన్న అమ్మఒడి పథకంలో 44,48,865 మందికి రూ.26,067.30 కోట్లను జమ చేశారు. జగనన్న వసతి దీవెనలో 25,17,245 మందికి రూ.4,275.76 కోట్లను అందించారు. జగనన్న విద్యా దీవెన పథకంలో 26,98,728 మందికి రూ. 12,609.68 కోట్లను అందించారు. జగనన్న విదేశీ విద్యా దీవెన పథకంలో 408 మందికి రూ.107.07 కోట్లను ఇచ్చారని తెలిపారు.చంద్రబాబు పెండింగ్ ఫీజు బకాయిలును క్లియర్ చేసిన జగన్ ప్రభుత్వం... 2017-2018, 2018-2019 విద్యాసంవత్సరాలలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలోని ఫీజు బకాయిలు కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 2019-2020 విద్యాసంవత్సరంలో విడుదల అయ్యాయన్నారు.అలాగే కుటుంభ వార్షికాదాయాన్ని కూడా అప్పటి టిడిపి ప్రభుత్వం రూ 1 లక్షగా నిర్ధారిస్తే, వీలైనంత ఎక్కువ మందికి ప్రయోజనం చేకూర్చాలనే సదుద్దేశ్యంతో జగన్ ప్రభుత్వం వార్షికాదాయం రూ 2.50 లక్షల వరకూ వున్నా లబ్ది చేకూరేలా చేసిందన్నారు.ఈ నేపథ్యంలో వసతి దీవెన పథకం ద్వారా ఐటిఐ విద్యార్థులకు రూ 10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ 15 వేలు,డిగ్రీ,ఇంజనీరింగ్, మెడిసిన్ విద్యార్థులకు రూ 23 వేలు ప్రకారం అందించి విద్యార్థులకు జగన్ తోడ్పాటు అందించారన్నారు. తిరోగమన నిర్ణయాలతో ప్రభుత్వ బడులను మళ్లీ మొదటికే తీసుకెళు న్నట్లుగా ఉంది... ప్రభుత్వ పాఠశాలల్లో కొన్ని పథకాల రద్దుతో పేద పిల్లల నాణ్యమైన విద్యకు గండికొడుతున్నారన్నారు. సీఎంగా చంద్రబాబు, విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ తిరోగమన నిర్ణయాలతో ప్రభుత్వ స్కూళ్లను మళ్లీ మొదటికే తీసుకెళ్తున్నారని ఆరోపించారు. మీ ఇళ్లల్లో పిల్లలకు అత్యుత్తమ చదువులు అందించాలను కుంటారు కానీ, గవర్నమెంటు స్కూలు పిల్లల విషయంలో వివక్ష ఎందుకు? అని ప్రశ్నించారు.గవర్నమెంటు స్కూళ్లలో ఇంగ్లిషు మీడియంను వ్యతిరేకిస్తూ కోర్టులకు వెళ్లి అడ్డుకున్న తీరును ఇప్పటికీ ప్రజలు మరిచిపోలేరని వైకాపా పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్ వివరించారు.